ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -351 పేజీలు - 8 వెల - 03/- బుధవారం 8 ఏప్రిల్ 2026

# ఒక్క రాత్రిలో నాశనం చేస్తా



## 'హార్ముజ్'ను తెరవాల్సిందే : ట్రంప్ హెచ్చరిక

- ఖర్గ్ సహా ఇరాన్ వ్యాప్తంగా దాడులు ముమ్మరం
- వంతెనలు, రైల్వే మార్గాలు, ఎయిర్‌పోర్టుపై దాడులు
- తాజా దాడుల్లో 18మంది మృతి
- మేమూ రెడీ : ఇరాన్
- విద్యుత్ ప్లాంట్ల చుట్టూ మానవ హారాలు




**టెహ్రాన్ :న్యూఢిల్లీ ఏప్రిల్ 07 రిపబ్లిక్ న్యూస్**

తమ డిమాండ్లను ఆమోదించకుండా పెడచెవిన పెట్టిన నేపథ్య ంలో ఇరాన్ నాగరికతను ఒక్క రాత్రిలో నాశనం చేస్తామని బెదిరించారు. "ఈ రాత్రికే మొత్తం నాగరికత అంతరిస్తుంది. తిరిగి దానిని ఎన్నటికీ పునరుద్ధరించలేం. అలా జరగాలని నేను కోరుకోవడం లేదు. కానీ బహుశా జరగవచ్చు." అని ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. అంతకుమించి ఆయన వివరాలివ్వలేదు. కానీ, ఇరాన్ వంతెనలు, విద్యుత్ ప్లాంట్లు, ఇతర పౌర సదుపాయాలే ఇక తమ లక్ష్యాలుగా ఉంటాయని అమెరికా అధ్యక్షుడు ఇప్పటికే హెచ్చరించారు.
కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకోవాలని లేదా హార్ముజ్ జలసంధిని తెరవాలని లేదంటే **మిగతా 2లో...**

# 39,436 కోట్లు 31 ప్రాజెక్టులు

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన 16వ ఎస్ఐపీబీ సమావేశం...
- రాష్ట్రానికి రూ.39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులు
- వివిధ రంగాల్లో 1.11 లక్షలకు పైగా ఉద్యోగావకాశాలు



**అమరావతి ఏప్రిల్ 07 రిపబ్లిక్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్‌లో భారీ పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంగళవారం సచివాలయంలో జరిగిన 16వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పరిశ్రమలు, విద్యుత్, ఐటీ, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి పలు**మిగతా 2లో...**



# బెంగాల్‌పై కన్నేస్తే.. పాక్ ముక్కలే

- పాక్ రక్షణ మంత్రి ఖవాజా వ్యాఖ్యలకు కౌంటర్
- రెచ్చగొట్టే ప్రకటనలై మండిపడ్డ రాజ్‌నాథ్ సింగ్

**న్యూఢిల్లీ ఏప్రిల్ 07 రిపబ్లిక్ న్యూస్**

పాకిస్థాన్‌కు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్ట్రాంరగ్ వార్నింగ్ ఇచ్చారు. బెంగాల్‌పై కన్నేస్తే ఈసారి పాక్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలియాలంటూ హెచ్చరికలు చేశారు. భవిష్యత్తులో భారత్ ఏమైనా దాడులకు పాల్పడితే.. కోల్‌కతానూ లక్ష్యంగా చేసుకుంటామని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల కవ్వింపులకు పాల్పడ్డారు. కోల్‌కతాపై దాడి చేస్తామన్న పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యలపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటుగా స్పందించారు. ఇలాంటి రెచ్చగొట్టే ప్రకటనలను ఆయన చేయకుండా ఉండాల్సిందని, బెంగాల్‌పై కన్నేస్తే పాకిస్థాన్ ఎన్ని ముక్కలుగా విడిపోతుందో **మిగతా 2లో...**

# అణుశక్తిలో భారత్ ఘనత..
## కల్పక్కం రియాక్టర్ క్రిటికాలిటీ!

- అణుశక్తి కార్యక్రమంలో కీలకమైన రెండో దశలోకి అడుగుపెట్టిన భారత్
- వాడిన ఇంధనం కంటే ఎక్కువ ఇంధనాన్ని ఉత్పత్తి చేయగల ప్రత్యేక టెక్నాలజీ
- ఈ ఘనత సాధించిన ప్రపంచంలో రెండో దేశంగా భారత్ ఆవిర్భావం
- భవిష్యత్తులో థోరియం నిల్వల వినియోగానికి ఇది కీలక ముందడుగు

2లో.



# ఏబీఎన్ ఆఫీస్ వద్ద వైసీపీ శ్రేణుల ఆందోళన..

- ఆర్కే వీకెండ్ కామెంట్ కథనంపై వైసీపీ శ్రేణుల నిరసన
- ఏబీఎన్-ఆంధ్రజ్యోతి కార్యాలయం ముట్టడికి యత్నం
- మావిగన్ వివాదాన్ని పక్కదోవ పట్టించేందుకేనని విమర్శలు
- అపోలో ఆసుపత్రి రోగులకు తీవ్ర అసౌకర్యం


2లో.

# విజయన్, మోడీ మంచి మిత్రులు

- రాష్ట్ర యువతను మోసం చేస్తున్న పినరయ్
- కేరళంలో ఇక ఎల్‌డిఎఫ్‌కు కాలం చెల్లింది
- ప్రచారంలో సిఎం రేవంత్ రెడ్డి విమర్శలు

**తిరువనంతపురం ఏప్రిల్ 07 రిపబ్లిక్ న్యూస్**

కేరళ ప్రజలను పినరయి విజయన్ మోసం చేస్తున్నారని కేరళ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోమారు విమర్శలు గుప్పించారు. ఈ విషయంలో తాను చర్చకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పినరయి విజయన్.. మోదీ నుంచి సూచనలు తీసుకుంటున్నారు. వారి మధ్య ఒప్పందం **2లో...**



# రాజ్ కెసిరెడ్డికి బెయిల్ మంజూరు

- లిక్కర్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రాజ్ కెసిరెడ్డి
- సుమారు ఏడాది కాలంగా జైల్లో ఉంటున్న వైనం
- గతంలో పలుమార్లు బెయిల్ తిరస్కరించిన కోర్టు


2లో.

# అగ్నిమాపక శాఖకు కొత్త రూపు

- ఆధునిక వాహనాలు, పరికరాలు ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- అగ్నిమాపక శాఖ ఆధునికీకరణకు ప్రభుత్వం శ్రీకారం
- రూ.33.25 కోట్ల విలువైన వాహనాలు, పరికరాలను ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రంలో పెరుగుతున్న హై-రైజ్ భవనాలకు అనుగుణంగా ఆధునికీకరణ జరగాలన్న సీఎం


2లో.

# 'మావిగన్' నుంచి డైవర్షన్ కోసమే

ఏబీఎన్ రాధాకృష్ణ ఈ వ్యాఖ్యలు చేశారు: జగన్


2లో.

# 'మావిగన్' నుంచి డైవర్షన్ కోసమే

**ఏబీఎన్ రాధాకృష్ణ ఈ వ్యాఖ్యలు చేశారు: జగన్**

**అమరావతి ఏప్రిల్ 07 రిపబ్లిక్ న్యూస్**

ఏబీఎన్–ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణపై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వైసీపీ నాయకుల భార్యలను ఉద్దేశించి రాధాకృష్ణ అత్యంత అసహ్యకరమైన, దిగజారిన భాషను ఉపయోగించారని, ఇది మహిళలను ఉద్దేశపూర్వకంగా అవమానించడమేనని జగన్ తీవ్రంగా ఖండించారు. ఈ వ్యాఖ్యలు కేవలం విమర్శ కాదని, మహిళల ఆత్మగౌరవంపై చేసిన దాడిగా భావించాలని ఆయన అన్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ ప్రకటన చేశారు."రేపు వైయస్ జగన్ మోహన్ రెడ్డి మీ భార్యలను మీ భార్యలు కాదని చెబితే, మీరు దాన్ని నమ్మి, మీ సొంత భార్యలను అక్కచెల్లెళ్లుగా భావించి మరీ పెళ్లి సంబంధాలు చూసే స్థాయికి దిగజారిపోతారు. అంతగా వెన్నెముకలేని నాయకులు వైసీపీలో ఉన్నారు!" అంటూ వేమూరి రాధాకృష్ణ ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఛానల్ లో వ్యాఖ్యానించారు. మహిళలను ఉద్దేశించి ఇలాంటి అసహ్యకరమైన, దిగజారిన భాషను ఉపయోగించడం, వారిని రాజకీయ చర్చల్లోకి లాగడం విమర్శ కానే కాదు.

ఆ వ్యాఖ్యలు మహిళలను అవమాన పరచడమే కాకుండా, వారిని కించపరిచేలా చేసిన దాడిగానే భావించాలి. ఎలాంటి వివక్ష పూరిత జర్నలిజం చేస్తున్నారన్నదానిపై ఈ వ్యాఖ్యలు తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇవి మహిళలను అవమానించడానికే కాదు, ప్రజల్లో 'మావిగన్ ప్రతిపాదనపై జరుగుతున్న చర్చను దారి మళ్లించడానికి ఉద్దేశపూర్వకంగా చేసిన ప్రయత్నం.

'మావిగన్ ప్రతిపాదనను రాజకీయంగా ఎదుర్కోలేక, చంద్రబాబు, ఆయనకు అనుకూలంగా ఉన్న మీడియా ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తోంది. దీంట్లో భాగంగా తప్పుడు ప్రచారాలు చేయడమే కాకుండా దూషణలకు కూడా దిగారు. మేము శాంతియుతంగా నిరసనలు చేపట్టి, రాధాకృష్ణపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాం. ఇంత తీవ్రమైన వ్యాఖ్యలు చేసినప్పటికీ, మా నాయకులు, కార్యకర్తలు ఎక్కడా హింసకు పాల్పడకుండా, శాంతియుతంగా, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ అత్యంత సంయమనంతో వ్యవహరించారు.

ఈ జుగుప్సాకర వ్యాఖ్యలను ఖండించకుండా, చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్ ఈ వ్యాఖ్యలకు మద్దతు ఇవ్వడం, మహిళల పట్ల వారికి ఉన్న అవమానకర ధోరణిని, ద్వేషభావాన్ని చూపిస్తోంది. రాధాకృష్ణపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. బాధ్యతారహిత, విషపూరిత వ్యాఖ్యలను సమర్థించిన నాయకుల వైఖరిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం" అంటూ జగన్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు.

# రూ.39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులు

**మొదటిపేజీ తరువాయి**

రంగాల్లో మొత్తం రూ.39,436.84 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు బోర్డు ఆమోదం తెలిపింది. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో ప్రత్యక్షంగా 1,11,278 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, పి. నారాయణ, కందుల దుర్గేశ్, అనగాని సత్యప్రసాద్, టీజీ భరత్, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్ధన్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

**ఎస్ఐపీబీ ఆమోదం పొందిన పెట్టుబడుల వివరాలు:**

విద్యుత్ రంగం (8 ప్రాజెక్టులు): మొత్తం పెట్టుబడి రూ.12,552 కోట్లు, ఉద్యోగాలు 69,070.

1. క్లీన్ రెన్యువబుల్ ఎనర్జీ హైబ్రిడ్ సిక్స్ ప్రైవేట్ లిమిటెడ్: కడప, అనంతపురం జిల్లాల్లో రూ.1,391 కోట్ల పెట్టుబడితో 190 ఉద్యోగాలు.
2. క్లీన్ రెన్యువబుల్ ఎనర్జీ హైబ్రిడ్ సిక్స్ ప్రైవేట్ లిమిటెడ్: కడప జిల్లాలో రూ.1,391 కోట్ల పెట్టుబడితో 190 ఉద్యోగాలు.
3. ఎస్సార్ రెన్యువబుల్స్ సోలార్ టు లిమిటెడ్: కర్నూలు జిల్లాలో రూ.1,327 కోట్ల పెట్టుబడితో 1,035 ఉద్యోగాలు.
4. ఎస్సార్ రెన్యువబుల్స్ హైబ్రిడ్ వన్ లిమిటెడ్: కర్నూలు జిల్లాలో రూ.2,714 కోట్ల పెట్టుబడితో 1,240 ఉద్యోగాలు.
5. ఎస్సార్ రెన్యువబుల్స్ హైబ్రిడ్ వన్ లిమిటెడ్: అనంతపురం జిల్లాలో రూ.1,714 కోట్ల పెట్టుబడితో 220 ఉద్యోగాలు.
6. పేస్ డిజిటెక్ ప్రైవేట్ లిమిటెడ్: కడప జిల్లాలో రూ.745 కోట్ల పెట్టుబడితో 345 ఉద్యోగాలు.
7. ఎస్ఏఈఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్: పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు, బాపట్ల, ఏలూరు, విజయనగరం జిల్లాల్లో రూ.3,200 కోట్ల పెట్టుబడితో 65,000 ఉద్యోగాలు.
8. హెచ్‌హెచ్‌పీ ఎయిట్ ప్రైవేట్ లిమిటెడ్: తిరుపతి జిల్లాలో రూ.70 కోట్ల పెట్టుబడితో 850 ఉద్యోగాలు.

ఐటీ, ఎలక్ట్రానిక్స్ (11 ప్రాజెక్టులు): మొత్తం పెట్టుబడి రూ.18,210.36 కోట్లు, ఉద్యోగాలు 36,411.

9. ఇన్ఫోసిస్ లిమిటెడ్: విశాఖ యండాడలో రూ.750 కోట్లతో 7,000 ఉద్యోగాలు.
10. క్రెడెన్స్ రియాలిటీ: విశాఖ తాళ్లవలసలో రూ.386.88 కోట్లతో 6,500 ఉద్యోగాలు.
11. ఫ్యూజీ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్: విశాఖ కాపులుప్పాడలో రూ.425 కోట్లతో 2,500 ఉద్యోగాలు.
12. శ్రీటెక్ డేటా లిమిటెడ్: విశాఖ కాపులుప్పాడలో రూ.1,800 కోట్ల పెట్టుబడి.
13. పీజీ టెక్నోప్లాస్ట్: తిరుపతి జిల్లా శ్రీసిటీలో రూ.1,305 కోట్లతో 2,910 ఉద్యోగాలు.
14. ఎన్‌పీఎస్‌పీఎల్ స్పెషాలిటీ కెమికల్స్: చిత్తూరు జిల్లా కుప్పంలో రూ.2,550 కోట్లతో 400 ఉద్యోగాలు.
15. ఐస్ప్రౌట్ బిజినెస్ సెంటర్: విశాఖపట్నంలో రూ.626.90 కోట్లతో 12,500 ఉద్యోగాలు.
16. ఆర్ఆర్‌పీ ఎలక్ట్రానిక్స్: శ్రీ సత్యసాయి జిల్లాలో రూ.10,239.78 కోట్లతో 3,017 ఉద్యోగాలు.
17. సీ డాక్: అమరావతి క్వాంటం వ్యాలీలో రూ.17 కోట్లతో 12 ఉద్యోగాలు.
18. పీక్యూ స్టేషన్ ప్రైవేట్ లిమిటెడ్: అమరావతి క్వాంటం వ్యాలీలో రూ.1.8 కోట్లతో 20 ఉద్యోగాలు.
19. క్వాంటం ఏఐ గ్లోబల్: అమరావతి క్వాంటం వ్యాలీలో రూ.108 కోట్లతో 1,552 ఉద్యోగాలు.

పర్యాటక రంగం (2 ప్రాజెక్టులు): పెట్టుబడి రూ.200.15 కోట్లు, ఉద్యోగాలు 270.

20. సన్ రే గ్రీన్ స్పేస్: విజయనగరంలో రూ.117.66 కోట్లతో 150 ఉద్యోగాలు.
21. రవిప్రియ హాస్పిటాలిటీస్: ఒంగోలులో రూ.82.49 కోట్లతో 120 ఉద్యోగాలు.

ఫుడ్ ప్రాసెసింగ్ (2 ప్రాజెక్టులు): పెట్టుబడి రూ.1,222.73 కోట్లు, ఉద్యోగాలు 550.

22. ఇండస్ కాఫీ ప్రైవేట్ లిమిటెడ్: తిరుపతిలో రూ.233.73 కోట్లతో 100 ఉద్యోగాలు.
23. రెడ్ బెర్రీ ఫుడ్ లాజిస్టిక్స్: చిత్తూరులో రూ.989 కోట్లతో 450 ఉద్యోగాలు.

పరిశ్రమలు, వాణిజ్యం (8 ప్రాజెక్టులు): పెట్టుబడి రూ.7,251.6 కోట్లు, ఉద్యోగాలు 4,977.

24. మెట్రో డెకరేటివ్ లిమిటెడ్: నాయుడుపేటలో రూ.1,032 కోట్లతో 400 ఉద్యోగాలు.
25. ఆర్సెల్లార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా: విశాఖలో రూ.1,400 కోట్లతో 250 ఉద్యోగాలు.
26. శ్యామ్ మెటాలిక్స్ అండ్ ఎనర్జీ: నెల్లూరులో రూ.3,678 కోట్లతో 3,200 ఉద్యోగాలు.
27. బాల్ బెవరేజెస్ ప్యాకేజింగ్: శ్రీసిటీలో రూ.633 కోట్లతో 117 ఉద్యోగాలు.
28. సాన్సో ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్: ఏలూరులో రూ.80 కోట్లతో 210 ఉద్యోగాలు.

# బెంగాల్‌పై కన్నేస్తే..పాక్ ముక్కలే

**మొదటిపేజీ తరువాయి**

తెలియాలని అన్నారు. ఈ వ్యాఖ్యల పైనే తాజాగా రాజ్‌నాథ్ ఘాటుగా స్పందించారు. ఓ వార్తా సంస్థతో ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యల వల్లనే 55 ఏళ్ల క్రితం పాక్ రెండుగా విడిపోయిన విషయాన్ని గుర్తుచేశారు. 1971లో జరిగిన యుద్ధంలో పాకిస్థాన్ నుంచి విడిపోయి బంగ్లాదేశ్ స్వతంత్ర దేశంగా ఏర్పడింది. నాడు బంగ్లా విముక్తి పోరాటానికి భారత సైన్యం అండగా నిలిచింది. ఉద్రిక్తతలను పెంచే ప్రకటనలు చేయవద్దని ఇస్లామాబాద్‌ను ఆయన హెచ్చరించారు. వారు బెంగాల్‌పై కన్నేస్తే.. ఈసారి పాక్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలియాలి అని వ్యాఖ్యానించారు. భారత్ భవిష్యత్తులో ఎలాంటి దుస్సాహసాలకు పాల్పడినా కోల్‌కతాపై దాడి చేస్తామని ఖవాజా ఆసిఫ్ గత శనివారంనాడు నోరుపారేసుకున్నారు. దీనిపై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్ర మమతా బెనర్జీ, ఎంపీ అబిషేక్ బెనర్జీ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలకు దిగింది. కోల్‌కతాపై దాడి చేస్తామని బహిరంగంగా బెదిరించినా ఖవాజా ఆసిఫ్ ప్రకటలను ఖండించే ధైర్యం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షాకు లేకుండా పోయిందని అభిషేక్ బెనర్జీ విమర్శించారు. ఒక ఔన్సు ధైర్యం ఉన్నా కేంద్ర బలగాలకు, బీఎస్ఎఫ్, ఇండియన్ ఆర్మీకు పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను తిరిగి పట్టుకునేందుకు స్వేచ్ఛనివ్వాలని అన్నారు. మోదీ, అమిత్, రాజ్‌నాథ్ సింగ్‌కు ఆ సాహసం ఉందా? అని ప్రశ్నించారు. మమతా బెనర్జీ సైతం కోల్‌కతాపై దాడి చేస్తామన్న పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యలపై ప్రధాని మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. భారత్ స్పందన తీవ్రంగా ఉంటుందని ఆయన ఎందుకు హెచ్చరించలేకపోతున్నారు? అని నిలదీశారు. ప్రధాని రాజీనామాకు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో రాజ్‌నాథ్ సింగ్ తాజాగా స్పందించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# ఒక్క రాత్రిలో నాశనం చేస్తా

**మొదటిపేజీ తరువాయి**

ఇరాన్ వినాశనం తప్పదని అమెరికా అధ్యక్షుడు ఇచ్చిన గడువు ముగియడానికి కొద్దిగంటలే మిగిలివున్న వేళ మంగళవారం ఇరాన్ వ్యాప్తంగా పలు మౌలిక వసతులు, కీలక లక్ష్యాలపై దాడులు జరిగినట్లు వరుసగా వార్తలు అందుతున్నాయి. అలాగే ఇరాన్ ఇంధన నిల్వలకు అత్యంత కీలకమైన ఖర్గ్ ద్వీపంలోని పలు మిలటరీ లక్ష్యాలపై కూడా అమెరికా దాడులు జరిపింది. గుర్తు తెలియని అమెరికా సీనియర్ అధికారిని ఉటంకిస్తూ మంగళవారం యాక్సిస్ వార్తా సంస్థ ఈ వివరాలు వెల్లడించింది. అలాగే టెహ్రాన్‌కు దక్షిణంగా, ఇరాన్ నగరమైన క్వామ్స్‌కు సమీపంలో గల వంతెనపై కూడా దాడులు జరిగాయని ప్రావిన్స్ డిప్యూటీ గవర్నర్ తెలిపారు. కొద్ది నిమిషాల క్రితమే క్వామ్స్ కమ్యూనికేషన్ లైన్లకు సంబంధించిన వంతెనల్లో ఒక దానిపై దాడి జరిగిందని గవర్నర్ మోర్తెజా హైదరి తెలిపారు. అలాగే ఇరాన్‌లోని అల్బొరాజ్ ప్రావిన్స్‌లో జరిగిన వైమానిక దాడుల్లో 18మంది మరణించినట్లు ప్రభుత్వ మీడియా తెలిపింది. ఖొరామాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం లక్ష్యంగా కూడా దాడులు జరిగాయని ప్రభుత్వ వార్తా సంస్థ తెలిపింది. మరిన్ని వివరాలు అందాల్సి వుందని పేర్కొంది. ఇరాన్ బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమంతో సంబంధమున్న మిలటరీ స్థావరమైన పర్చిన్‌కు సమీపంలోని ప్రాంతాలపై, టెహ్రాన్‌కు నట్టనడిబొడ్డున గల కొన్ని పాయింట్లపై దాడులు జరిగాయి. క్రూయిజ్ క్షిపణి ఒక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుంటున్న వీడియో ఒకటి బాగా వైరల్ అయింది. టెహ్రాన్‌లోని యూదు ప్రార్ధనా మందిరం ఒకటి ఈ దాడుల్లో పూర్తిగా ధ్వంసమైందని ఇరాన్ మెహర్ వార్తా సంస్థ తెలిపింది. ఇరాన్‌పై వరుసగా వైమానిక దాడులతో దండెత్తామని ఇజ్రాయిల్ మిలటరీ ప్రకటించింది. అంతర్జాతీయ మధ్యవర్తుల నుంచి కాల్పుల విరమణకు ఎలాంటి ప్రతిపాదన అందలేదని ట్రంప్ ప్రకటించిన వెంటనే ఈ దాడులు ముమ్మరమయ్యాయి. కొద్దిసేపటి క్రితమే ఐడీఎఫ్ దాడులను ముగించిందని, టెహ్రాన్‌లోని తీవ్రవాద మౌలిక వసతులను నాశనం చేశామని ఇజ్రాయిల్ మిలటరీ తన అధికారిక టెలిగ్రామ్ చానెల్‌లో పేర్కొంది. ఇరాన్ వ్యాప్తంగా డజన్ల సంఖ్యలో మౌలిక వసతులను లక్ష్యంగా చేసుకుని విస్తారంగా దాడులు పూర్తి చేసినట్టు తెలిపింది. అయితే ఏ ఏ స్థావరాలు, ఇతరత్రా వివరాలను వెల్లడించలేదు. ఈ దాడులతో మరోసారి ముడిచమురు ధరలు భగ్గుమన్నాయి. రికార్డు స్థాయిలో బారెల్ ధర 116 డాలర్లకు చేరింది. ఇరాన్ యుద్ధం అమెరికా అగ్ర నాయకత్వాన్ని స్తంభింపజేసిందని ఇటలీ రక్షణ మంత్రి వ్యాఖ్యానించారు. కాగా యుద్ధాన్ని నిలుపు చేసేందుకు పాకిస్తాన్ చేస్తున సానుకూల ప్రయత్నాలు, కీలకమైన దశకు చేరుకున్నాయని పాకిస్తాన్‌లో ఇరాన్ రాయబారి రెజా అమిరి మొఘాదమ్ వ్యాఖ్యానించారు.

ఇరాన్ కాలమానం ప్రకారం మంగళవారం రాత్రి 9గంటల వరకు రైళ్ళలో ప్రయాణాలు చేయవద్దని ఇరాన్ ప్రజలను ఇజ్రాయిల్ మిలటరీ హెచ్చరించింది. రైళ్ళకు, రైల్వే లైన్లకు సమీపంలో ఉన్నట్లైతే ప్రాణాలకు ముప్పు తప్పదని స్పష్టం చేసింది. అయితే ఏ ఏ ప్రాంతాల్లోని రైల్వే మార్గాలు తమ లక్ష్యాలనే వివరాలు ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో ఇరాన్ కూడా అప్రమత్తమైంది. దేశంలోని మాసాద్ ఏరియా వ్యాప్తంగా రైళ్ళ రాకపోకలు నిలిచిపోయాయి.దక్షిణ లెబనాన్‌లో డిఫెన్స్ లైన్ పొడవునా తమ బలగాల మోహరింపు పూర్తయిందని ఇజ్రాయిల్ మిలటరీ మంగళవారం ప్రకటించింది. అయితే ఎక్కడ, ఎంతమంది అనే వివరాలు ఇవ్వలేదు. లెబనాన్ భూభాగంలోకి చొచ్చుకువెళ్ళేలా ఎంత దగ్గరలో బలగాలను మోహరించిందనే సమాచారం స్పష్టంగా ఇవ్వలేదు. ఈ దశలో ఐడీఎఫ్ సైనికులు తమ యుద్ధ ట్యాంక్ విధ్వంసక క్షిపణి వ్యవస్థలతో సర్వం మోహరించి వున్నారని మిలటరీ ప్రకటన పేర్కొంది.

**రెస్క్యూ ఆపరేషన్ గురించి ఎవరు చెప్పారు?**

**జర్నలిస్టులను నిలదీసిన ట్రంప్..చెప్పకుంటే జైలుకేనని బెదిరింపు**

యుద్ధంలో ఆచూకీ తెలియకుండా పోయిన పైలట్ కోసం జరిపిన రెస్క్యూ ఆపరేషన్‌ను తమ ప్రభుత్వంలోని వారే లీక్ చేశారని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మండిపడ్డారు. అతనో 'మచ్చ' లాంటి వాడని, అతనిని కనిపెట్టేందుకు తమ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందని చెప్పారు. ఇరాన్‌లో చిక్కుబడిపోయిన పైలట్ కోసం అమెరికా జరిపిన రెస్క్యూ ఆపరేషన్ గురించి ఆయన సోమవారం విలేకరులతో ముచ్చటించారు. ఆచూకీ తెలియకుండా పోయిన వైమానిక దళ అధికారి కోసం జరిపిన గాలింపు చర్యల గురించి ముందుగా వార్తను అందించిన పాత్రికేయుడిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సమాచారాన్ని ఇచ్చినవారి పేరును బయటపెట్టని పక్షంలో తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు.

# ఏపీ అగ్నిమాపక శాఖకు కొత్త రూపు...

**ఆధునిక వాహనాలు, పరికరాలు ప్రారంభించిన సీఎం చంద్రబాబు**



**అమరావతి ఏప్రిల్ 07 రిపబ్లిక్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక, విపత్తు నిర్వహణ శాఖ బలోపేతం దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. శాఖ ఆధునికీకరణలో భాగంగా మొత్తం రూ.252.93 కోట్లతో చేపట్టిన ప్రణాళికలో తొలి దశగా, రూ.33.25 కోట్ల విలువైన నూతన వాహనాలు, అత్యాధునిక పరికరాలను ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం ప్రారంభించారు. అమరావతిలోని పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన జెండా ఊపి కొత్త వాహనాలను సేవలకు అంకితం చేశారు.ఈ సందర్భంగా అధికారులు కొనుగోలు చేసిన పరికరాలు, వాహనాల పనితీరును ముఖ్యమంత్రికి వివరించారు. తొలి విడతలో భాగంగా రూ.18 కోట్ల వ్యయంతో 25 అధునాతన అగ్నిమాపక శకటాలు, రూ.10 కోట్లతో హై ప్రెషర్ పంపులు కలిగిన 40 క్విక్ రెస్పాన్స్ వాహనాలు, రూ.2.49 కోట్లతో 50 అత్యవసర రబ్బర్ బోట్లు, రూ.2.08 కోట్లతో 30 బీఏ సెట్ కంప్రెసర్లను ప్రభుత్వం సమకూర్చింది. కేంద్ర ప్రభుత్వ నిధులను సమర్థంగా వినియోగించుకుని ఈ పరికరాలను అందుబాటులోకి తెచ్చిన అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు.ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ, ప్రజల ప్రాణాలను కాపాడటానికి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు స్పష్టం చేశారు. రాజధానితో పాటు రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో ఎత్తైన భవనాల (హై-రైజ్ బిల్డింగ్‌లు) నిర్మాణం పెరుగుతున్నందున, వాటికి అనుగుణంగా అగ్నిమాపక శాఖ ఆధునిక పరికరాలను సమకూర్చుకోవాలని సూచించారు. గతంలో అగ్నిమాపక విభాగంలో ఏపీ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేదని, మళ్లీ అదే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విపత్తుల సమయంలో పొరుగు రాష్ట్రాలకు సైతం సహాయం చేసిన ఘనమైన చరిత్ర మనకు ఉందని గుర్తుచేశారు.అన్ని సవాళ్లను అధిగమించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులను సమర్థంగా సద్వినియోగం చేసుకుని అగ్నిమాపక శాఖను మరింత బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి అనిత, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, అగ్నిమాపక శాఖ డీజీ పీవీ రమణ, హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విజయన్, మోడీ మంచి మిత్రులు

**మొదటిపేజీ తరువాయి**

ఉంది. కేసుల నుంచి మోదీ ఆయనను రక్షిస్తున్నారు. రాష్ట్రంలో యువతను విజయన్ మోసం చేస్తున్నారు. కేరళ ప్రజల నుంచి నాకు ఫీడ్‌బ్యాక్ వచ్చింది. విజయన్‌కు కేసీఆర్ మంచి మిత్రుడు. కేసీఆర్ పాలన గురించి విజయన్ ప్రస్తావించారని రేవంత్ అన్నారు. కేరళం యువత హార్డ్ వర్కింగ్ పీపుల్ అని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. తాజాగా కేరళం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీఎం రేవంత్ అక్కడి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. గల్ఫ్ దేశాల అభివృద్ధిలో కేరళం యువత పాత్ర కీలకమన్నారు. కేరళంలోనే విషాద స్టోరీలకు యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ ప్రభుత్వం చరమాంకం పలుకుందన్నారు. యూడీఎఫ్ గవర్నమెంట్ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పినరయి విజయన్ అంటే తనకు గౌరవమని.. కానీ ఆయన ప్రభుత్వం అంటే తనకు నచ్చదన్నారు. ఊమెన్ చాండీ కరుణాకరన్ ఆధ్వర్యంలో కేరళ అభివృద్ధి చెందిందన్నారు. కేరళంకు పినరయి విజయన్, మోడీలు వద్దు. పినరయి విజయన్ జ్యోతి బసు, సోమనాథ్ చటర్జీలను మరచిపోయి చాలా కాలం అయ్యింది. ఎన్డీఏ తరపున పినరయి విజయన్ కేరళంలో పని చేస్తున్నారు. కేరళంలో ప్రతి సమస్యకు కారణం పినరయి విజయన్. గత పదేళ్లుగా పినరయి విజయన్ కాకుండా మరో వామపక్ష నేత లీడర్‌గా లేరు. 2023కు ముందు తెలంగాణను తాను తప్ప ఎవరు నడిపించ లేరు అని పినరయి విజయన్ స్నేహితుడు కేసీఆర్ అనుకున్నారు. కానీ కాంగ్రెస్ వచ్చి తెలంగాణలో అభివృద్ధి చేస్తోంది. కేరళంలో యూడీఎఫ్ వచ్చి పినరయి విజయన్ కోటను బద్దలు కొడుతుంది. మోడీ పినరయి విజయన్ పేరుతో కేరళంలోకి ఎంటర్ అవుతున్నారు. మోడీ, పినరయి విజయన్ ఇద్దరూ బ్రదర్స్. కేరళంలో పినరయి, ఢిల్లలో మోడీ మంచి మిత్రులని సీఎం రేవంత్ విమర్శలు గుప్పించారు.

# ఏబీఎన్ ఆఫీస్ వద్ద వైసీపీ శ్రేణుల ఆందోళన..

ఏబీఎన్ ఆంధ్రజ్యోతిలో ప్రసారమైన 'వీకెండ్ కామెంట్ బై ఆర్కే' కథనంపై వైసీపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మంగళవారం వైసీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హైదరాబాదులోని ఏబీఎన్–ఆంధ్రజ్యోతి కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. కార్యాలయంలోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించిన నిరసనకారులను పోలీసులు అడ్డుకోవడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. వైసీపీ అధినేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ 'మావిగన్' వ్యాఖ్యలపై ఏబీఎన్ ఆంధ్రజ్యోతి యజమాని, ప్రముఖ పాత్రికేయుడు రాధాకృష్ణ తన వీకెండ్ కామెంట్ లో విశ్లేషణ చేశారు. ఈ కథనం అటు ఏబీఎన్ ఛానల్ లో, ఇటు ఆంధ్రజ్యోతి దినపత్రికలో కొత్త పలుకు కాలమ్ లో ప్రచురితమైంది. ఇందులో రాధాకృష్ణ చేసిన వ్యాఖ్యలపై వైసీపీ క్యాడర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.ఏపీ మహిళలను అవమానించారంటూ రాధాకృష్ణపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇదే అంశంపై మంగళవారం ఉదయం హైదరాబాద్ లోని ఫిల్మ్ నగర్ లో ఉన్న ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఛానల్ ఆఫీసును ముట్టడించేందుకు పెద్ద సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు తరలివచ్చారు. పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా బారికేడ్లు ఏర్పాటు చేసి వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఏబీఎన్ ఆఫీసు వద్ద ట్రాఫిక్ జామ్ అయింది. వైసీపీ నాయకులు, కార్యకర్తలు తమ వాహనాలను రోడ్డుపైనే పార్క్ చేయడంతో ఆ మార్గంలో వెళ్లే వాహనాలకు ఇబ్బందులు తప్పలేదు. సమీపంలోనే అపోలో ఆసుపత్రి ఉండడంతో చికిత్స కోసం వచ్చిన రోగులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. పోలీసులు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నా వైసీపీ శ్రేణులు వినిపించుకోలేదు. నిరసనకారులు వైసీపీ నేత అంబటి రాంబాబు నేతృత్వంలో ఏపీ నుంచి హైదరాబాద్ కు వచ్చినట్లు తెలుస్తోంది.

# అణుశక్తిలో భారత్ చారిత్రాత్మక ఘనత..
# కల్పక్కం రియాక్టర్ క్రిటికాలిటీ!

**ఏప్రిల్ 07 రిపబ్లిక్ న్యూస్**

భారత అణుశక్తి రంగంలో సరికొత్త అధ్యాయం మొదలైంది. తమిళనాడులోని కల్పక్కంలో నిర్మించిన ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ (పీఎఫ్ బీఆర్) తొలిసారిగా 'క్రిటికాలిటీ'ని విజయవంతంగా సాధించింది. దీంతో మన దేశం అణు విద్యుత్ కార్యక్రమంలో అత్యంత కీలకమైన రెండో దశలోకి అధికారికంగా ప్రవేశించింది.ఒక అణు రియాక్టరులో అణు విచ్ఛిత్తి ప్రక్రియ తనకు తానుగా, స్థిరంగా కొనసాగే అత్యంత కచ్చితమైన స్థితిని 'క్రిటికాలిటీ' అంటారు. అంటే, రియాక్టరులో జరిగే ప్రతి అణు విచ్ఛిత్తి ఘటన, తదుపరి విచ్ఛిత్తిని ప్రేరేపించడానికి అవసరమైన న్యైట్రాన్లను స్థిరమైన వేగంతో ఉత్పత్తి చేస్తుందని అర్థం. అంటే, 500 మెగావాట్ల సామర్థ్యం గల ఈ రియాక్టర్ ఇక విద్యుత్ ఉత్పత్తికి సిద్ధంగా ఉందని అర్థం. ఈ చారిత్రాత్మక విజయంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇది భారత అణు ప్రయాణంలో ఒక నిర్ణయాత్మక అడుగని, మన శాస్త్రవేత్తలు, ఇంజనీర్ల నైపుణ్యానికి నిదర్శనమని ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా కొనియాడారు.ఈ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ ప్రత్యేకత ఏమిటంటే, ఇది ఇంధనాన్ని వినియోగించుకోవడమే కాకుండా, వాడిన దానికంటే ఎక్కువ ఇంధనాన్ని (ప్లుటోనియం) ఉత్పత్తి చేస్తుంది. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో ప్రభుత్వ రంగ సంస్థ 'భవిని' దీనిని నిర్మించింది. వాణిజ్య స్థాయిలో రష్యా తర్వాత ఇలాంటి రియాక్టర్‌ను నిర్వహిస్తున్న ఘనత సాధించిన రెండో దేశంగా భారత్ నిలిచింది.భారత్ వద్ద యురేనియం నిల్వలు తక్కువగా, థోరియం నిల్వలు అపారంగా ఉన్నాయి. భవిష్యత్తులో ఈ థోరియం నిల్వలను వినియోగించుకుని విద్యుత్ ఉత్పత్తి చేసే మూడో దశకు ఈ రియాక్టర్ ఒక వారధిగా పనిచేస్తుంది. 2026 సెప్టెంబర్ నాటికి పూర్తిస్థాయి వాణిజ్య విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 2070 నాటికి 'నెట్ జీరో' లక్ష్యాన్ని చేరుకోవడంలో ఈ ముందడుగు కీలక పాత్ర పోషించనుంది.

# రాజ్ కెసిరెడ్డికి బెయిల్ మంజూరు

**ం అమరావతి ఏప్రిల్ 07 రిపబ్లిక్ న్యూస్**

ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రాజ్ కెసిరెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు భారీ ఊరటను కల్పించింది. ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. సుమారు ఏడాది కాలంగా జైల్లో ఉన్న ఆయనకు ఈ నిర్ణయం ఊరటనిచ్చింది.

గతేడాది ఏప్రిల్ 25న సిట్ అధికారులు రాజ్ కెసిరెడ్డిని అరెస్ట్ చేశారు. అప్పటి నుంచి ఆయన జ్యుడీషియల్ కస్టడీలోనే ఉన్నారు. గతంలో పలుమార్లు బెయిల్ పిటిషన్లు దాఖలు చేసినప్పటికీ కోర్టు వాటిని తిరస్కరించింది. అయితే, తాజాగా విచారణ చేపట్టిన హైకోర్టు కొన్ని నిబంధనలతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది.

# ఆంధ్రావని అభివృద్ధికి అమరావతి ఆయువుపట్టు

**-డా.జి.దశరథాచారి, మిన్నల్ రవి**



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 7, (రిపబ్లిక్ న్యూస్):**
జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో అంధకారంలో పడిన అమరావతి భవిష్యత్ ఇక దేదీప్యమానంగా ప్రకాశించేందుకు మార్గం సుగమమైందని, రాజధాని అమరావతికి చట్టబద్ధత లభించిందని తెలుపుతూ..ఇకపై ఆంధ్రావని అభివృద్ధికి అమరావతి ఆయువుపట్టు కాబోతున్నట్లు విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ డా.జి.దశరథాచారి మరియు వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి తెలిపారు. జగన్ రెడ్డి ఆడిన మూడు ముక్కలాటకు తెర దించుతూ, అమరావతికి చట్టబద్ధమైన రక్షణ కల్పిస్తూ కేంద్రం స్థాయిలో 'ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు-2026కు ఉభయ సభల ఆమోదం అనంతరం దానిని రాష్ట్రపతి సంతకం చేసిన తరువాత సోమవారం కేంద్ర న్యాయ శాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం శ్రీకాళహస్తి పట్టణం, 8 వ వార్డు పరిధిలోని ముత్తరాశి వారి పాలెంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ కరిమారియమ్మ దేవస్థానంలో నోటిఫికేషన్ ప్రతులకు అర్చన చేయించి, అంతర్జాతీయంగా అమరావతి అభివృద్ధి ప్రభవించాలని ప్రార్థించారు. ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ కేంద్రం ప్రవేశపెట్టిన రాష్ట్ర పునర్విభజన చట్ట సవరణ బిల్లుకు లోక్‌సభ, రాజ్యసభ ఆమోదం తెలపడం, రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (సీఆర్‌డీఏ) రాజధానిగా నోటిపై చేసిన ప్రాంతమంతా అమరావతి పరిధిలోకి వస్తుందని, అమరావతిని 2024 జూన్ 2 నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా గుర్తిస్తున్నట్లుగా ఈ బిల్లులో పేర్కొన్నారు. రాష్ట్రపతి సంతకం తర్వాత అమరావతిని రాజధానిగా ప్రకటిస్తూ కేంద్ర న్యాయశాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం, దీంతో 2024 జూన్ 2 నుంచి అమరావతికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని హోదా దక్కిందని సంతోషం వ్యక్తం చేశారు. 5 కోట్ల మంది ఆంధ్రుల ఆకాంక్ష నెరవేర్చడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ఏపీ ప్రజల తరపున తెలుగుదేశం పార్టీ కృతజ్ఞతలు తెలుపుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమం అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ డా.జి.దశరథాచారి, వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, గిరిజన సలహా మండలి సభ్యులు యం.సుబ్బయ్య, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ,శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్,తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి, తెలుగు మహిళా నాయకురాలు చంద్రకళ, తిరుపతి పార్లమెంటు నాయకులు కృష్ణమూర్తి,శివారెడ్డి,సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవంపై చైతన్య ర్యాలీ






**అనంతపురం వైద్యం, ఏప్రిల్ 07,( రిపబ్లిక్ న్యూస్ ):**
ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజలను చైతన్య పరుస్తూ నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గల అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 7 గంటలకు నగరంలోని కృష్ణ కళా మందిరం వద్ద ర్యాలీని సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. మల్లీశ్వరి, ఆర్ఎంఓ డాక్టర్ గుజ్జల హేమలత జెండా ఊపి ర్యాలీని లాంఛనంగా ప్రారంభించారు.నర్సింగ్ విద్యార్థులు బ్యానర్లు, ప్లకార్డులు చేతబట్టి టవర్ క్లాక్, సప్తగిరి సర్కిల్, జిల్లా పరిషత్ కార్యాలయం, తెలుగుతల్లి విగ్రహం మీదుగా ప్రభుత్వ సర్వజనాస్పత్రి వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ మానవహారంగా ఏర్పడి, ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ప్రాధాన్యాన్ని వివరించారు. ఆరోగ్యానికి సంబంధించి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరిస్తూ నినాదాలు చేశారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. దీంతో ర్యాలీ ప్రశాంతంగా ముగిసింది. కార్యక్రమంలో సర్వజనాస్పత్రి వైద్యులు డాక్టర్ హరిణి, డాక్టర్ రాధిక, డాక్టర్ శంకర్ నారాయణ, డాక్టర్ ప్రసూన, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ (హెచ్.డీ.ఎస్) సభ్యులు రత్నమయ్య. నరసింహులు, అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ స్టాఫ్ నర్సులు సునీత, మానస, బోయ సుకన్య, హైమావతి, రమాదేవి, పల్లవి, రాధ, ఎం.ఎన్.ఓలు వెంకటసాయి, వెంకటనారాయణ, సెక్యూరిటీ సిబ్బంది సుగుణ, శోభా, జుబేదా. లక్ష్మీప్రసన్న, శ్రీకాంత్, ప్రభు, నాగరాజు, అమర్నాధ్, ల్యాబ్ టెక్నిషియన్ కామేశ్, రేడియోగ్రాఫర్ నరసింహ, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, నిర్మల కాలేజ్ ఆఫ్ నర్సింగ్, శ్రీసాయి నర్సింగ్ కాలేజ్, ఆదర్శ నర్సింగ్ కాలేజ్, ఏఎన్ఎం, పీవీకేకే ఫార్మసీ, హోమియో ల్యాబ్ టెక్నిషియన్లు, ఐఎంఏ, ఐఏపీ సభ్యులు పాల్గొన్నారు.

# రైతులకు రాజముద్ర పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ

## పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఆర్డీఓ సువర్ణ

**శ్రీ సత్యసాయి / ఓడి చెరువు, ఏప్రిల్ 07, (రిపబ్లిక్ న్యూస్):**
పెద్దలు సంపాదించిన ఆస్తుల విషయాల్లో ఒకే కుటుంబంలో జన్మించిన సొంత రక్త సంబంధీకులే విభేధాలు తలెత్తి ఎలాంటి సంబంధాలు లేకుండా దూరమవుతున్నారని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీ సత్య సాయి జిల్లా ఓడి చెరువు మండలం వీరఓబున పల్లి గ్రామంలో మండల రెవెన్యూ అధికారులు మంగళవారం రైతులకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పాల్గొన్నారు.

**భూ వివాదాలకు తావు లేకుండా చేయాలన్న లక్ష్యం**
ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూఆస్తి మన జీవిత హక్కు అన్నారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో తెచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ వల్ల ఎంతో మంది రైతులు భూ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఇప్పటికీ ఆ సమస్యలు అలాగే ఉన్నాయని వాటి పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం గ్రామాల్లో భూ రీసర్వే నిర్వహించి ప్రభుత్వ రాజముద్ర కలిగిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అన్ని హక్కులతో అందించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఇక గ్రామాల్లో భూమి వివాదాలకు తావు లేకుండా చేయాలన్నదే కూటమి



ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే చాలా గ్రామాల్లో భూ రీసర్వేలు నిర్వహించి రైతులకు ఉచితంగా ప్రభుత్వ రాజముద్ర కలిగిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను మంజూరు చేశామని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని గ్రామాల్లో సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్రంలో పెద్ద ఎత్తున పెన్షన్ ,తల్లికి వందనం పథకం, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా లబ్దిదారులకు నిధులు అందిస్తున్నట్లు తెలిపారు.

**చుక్కల భూముల ఆన్లైన్ సమస్యలు త్వరగా పూర్తి చేస్తాం**
మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని వీటి పరిష్కారం కోసం ప్రభుత్వం భూ రీ సర్వే నిర్వహించి తగిన పరిష్కారాన్ని చూపుతున్నామన్నారు. అయితే మండలాల్లో చుక్కల భూముల ఆన్లైన్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వీటిని కూడా త్వరగా పూర్తిచేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అభివృద్ధి పథకాలను చేపట్టి ప్రజలకు సుపరిపాలన అందిస్తోందని తెలిపారు.

**భూ రీసర్వే నిర్వహించి పాసు పుస్తకాలను మంజూరు**
ఆర్డీవో సువర్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎంతో మంచి ఉద్దేశంతో గ్రామాల్లో భూ సమస్యలు తావు లేకుండా భూ రీసర్వే నిర్వహించి అన్ని హక్కులతో కలిగిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను మంజూరు చేస్తోందని తెలిపారు. ఇది ఎంతో మంచి అవకాశం ఉంది రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
అనంతరం ఓడి చెరువు మండలంలో స్వచ్ఛ రథాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చర్చి వారి జయచంద్ర మాజీ జెడ్పిటిసి పిట్టా ఓబుల్ రెడ్డి, మాజీ సర్పంచ్ శంకర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు రాష్ట్ర డైరెక్టర్ నారపరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఎంపీడీవో శివప్రసాద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు నిజాం కంచి సురేష్ ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాయకల్ గ్రామంలో జరుగుతున్న శ్రీ సుంకులమ్మ దేవర మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి

**కల్లూరు ప్రతినిధి, ఏప్రిల్ 07,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
కల్లూరు మండలం నాయకల్ గ్రామ వైఎస్ఆర్సిపి నాయకుల ఆహ్వానం మేరకు గ్రామంలో జరుగుతున్న శ్రీ సుంకులమ్మ దేవర మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో కల్లూరు మండలం నాయకులు, వైఎస్ఆర్సిపి మాజీ కార్పొరేటర్లు,అనుబంధ విభాగాలలో వివిధ హోదాలలో ఉన్నవారు,గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కల్లూరు మండల సమితి ఆధ్వర్యంలో ఆటో ప్రచారం

**కర్నూలు ఏప్రిల్ 07,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కల్లూరు మండల సమితి ఆధ్వర్యంలో ఆటో ప్రచార జాత ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగనాథం జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్రామీణ పేద కూలీలకు చిన్న సన్నకారు రైతులకు అండగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాలను రద్దు చేసింది. కొత్తగా విబిజి రాంజీ పథకం ప్రవేశపెట్టింది ఈ పథకంలో ఎలాంటి హక్కులు లేనటువంటి దీనిని అమలు చేయడం ద్వారా గ్రామీణ పేదలు కూలీలు ఉపాధి హక్కు కోల్పోయి పరిస్థితులు దాపరించాయి. 2014 లో మోడీ కేంద్రంలోకి అధికారం చేపట్టిన



వారి నుండి ఉపాధి హామీ పథకానికి నిధుల్లో కేటాయింపులు పోత పెడితే వచ్చారు అదే సమయంలో కార్పొరేట్ వర్గాలకు పన్ను రాయితీలు రుణ బకాయిల రద్దు లక్షల కోట్ల రూపాయలు దోచి పెట్టారు. ఉపాధి హామీ పథకం ప్రారంభించే నాటికి సుమారు రెండు కోట్ల మందిగాఉన్నలబ్ధిదారులసంఖ్య ప్రస్తుత 20 కోట్లకు చేరుకుంది. చట్టంలో నిర్దేశించినట్లు 100 రోజుల పని ఉపాధి కల్పన ఆచరణలో 50 రోజులకు పరిమితయింది కానీ కొత్త చట్టంలో 125 పని దినాలు కలుపిస్తావని పేర్కొనడం, పని దినాలు పెంచామని గొప్పలకు చెప్పుకోవడం అలాగే రోజువారి వేతనం 270 నుండి240 రూపాయలకు తగ్గించడం పుండు మీద కారం చల్లి భ్రమలు కల్పించడమే ఇన్ని కోట్ల మంది ఉపాధి హామీ పనుల కోసం వస్తున్నారంటే దానికి కారణం గ్రామీణ ప్రాంతాలలో వేరే పనులు దొరకకపోవడమే మనదేశంలో గ్రామ ప్రాంతాల్లో ప్రజలు ఎంతటించడం లేని పరిస్థితులుఎదుర్కొంటున్నారో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. గ్రామీణ ప్రాంత ప్రజానికానికి జీవనాడైనా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మరోపదం చేయడానికి బదులు మోడీ ప్రభుత్వం వికసిత భారత్ గ్యారంటీ రోజ్గార్ అజీవక్ మిషన్ ద్వారా ఉసురు తీస్తుంది కావున ఈ చట్టాన్ని జి రామ్ జి వెంటనే రద్దు చేసి గతంలో ఉన్నమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి బి బి రాముడు, రైతు నాయకులు పుల్లన్న, పెద్దటేకూరు భాష, బోయ ఆంజనేయులు తదితర రైతు రైతు కూలీలు పాల్గొన్నారు

# హుసేనాపురంలో మేజర్ ఛానల్ డీసిల్టింగ్ పనులు

## పరిశీలించిన ఎంపీడీవో నాగ అనసూయ

**ఓర్వకల్ ప్రతినిధి, ఏప్రిల్ 07,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్ మండలం హుసేనాపురం గ్రామపంచాయతీలో మంగళవారం రోజు జరుగుతున్న మేజర్ ఛానల్ డీసిల్టింగ్ పనులను ఎంపీడీవో నాగ అనసూయ సందర్శించి పరిశీలించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లతో మాట్లాడి పనుల పురోగతిని తెలుసుకున్నారు. చీవీమీా ద్వారా హాజరు నమోదు విధానాన్ని పరిశీలించగా ఎలాంటి సమస్యలు లేవని తెలిపారు. ఇంకా ఎక్కువ మంది కార్మికులు పనిలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్‌కు సూచించారుద



# భక్తి శ్రద్ధలతో భంభం సాహెబ్ ఉరుసు

**చిప్పగిరి, ఏప్రిల్ ,07,( రిపబ్లిక్ న్యూస్)**
మండల కేంద్రంలోని ప్రసిద్ధ హజరత్ సయ్యద్ షా సుల్తాన్ మోహియిద్దీన్ ఖాద్రి (భంభం బాబా ) దర్గా ప్రాంగణం మంగళవారం భక్తి శ్రద్ధలతో నిండిపోయింది. 117వ ఉరుసు మహోత్సవం సందర్భంగా దర్గా ప్రాంగణం ఆధ్యాత్మిక కాంతితో కళకళలాడింది. తెల్లవారుజాము నుంచే భక్తులు భారీగా తరలివచ్చి భంభం బాబా దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ ఉరుసు వేడుకలను వంశీయులు సయ్యద్ ఆరిఫ్ఫుద్దీన్ ఖాద్రి, సయ్యద్ అర్షద్ హాదీ ఖాద్రి ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. భంభం బాబా శంషార్ గ్రామ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. దర్గా నుంచి దర్గా స్థల దాత గొల్ల రంగప్ప ఇంటి వరకు శంషార్ ఊరేగింపు సాగింది. ఈ సందర్భంగా దర్గా పరిసరాలు భక్తుల ప్రార్థనలతో మారుమ్రోగాయి.
భక్తులు తమ కుటుంబ శ్రేయస్సు, ఆరోగ్యం, సుఖశాంతులు



కలగాలని మనసారా ప్రార్థనలు చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించి వందలాది మందికి ప్రసాదం పంపిణీ చేయడం విశేషంగా నిలిచింది.
ఈ మహోత్సవంలో గ్రామ పెద్దలు, ముస్లిం మత పెద్దలు, యువకులు, మహిళలు విశేషంగా పాల్గొన్నారు. గంధం వేడుకలు మత సామరస్యానికి, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తూ ప్రాంత ప్రజల్లో ఐక్యతను మరింత బలపరిచాయని నిర్వాహకులు సయ్యద్ షా వంశీయులు తెలిపారు.



# పంచలింగాల నుంచి బైరపురం వరకు నిర్మిస్తున్న నూతన రోడ్డు పనులను పరిశీలించిన కర్నూలు ఎంపీ



**కర్నూలు ప్రతినిధి, ఏప్రిల్ 07,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
మంగళవారం రోజుకర్నూలు రూరల్ మండలంలోని పంచలింగాల గ్రామం నుంచి అలంపూర్ నియోజకవర్గంలోని బైరాపురం వరకు ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నూతన రోడ్డును కర్నూల్ ఎంపీ బస్తిపాటి నాగరాజు పరిశీలించారు.ఈ సందర్భంగా పనుల్లో నాణ్యత పాటించి సకాలంలో పనులు పూర్తి చేయాలని ఆయన కాంట్రాక్టర్ కు సూచించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ పంచలింగాల నుంచి బైరపురం వరకు నిర్మిస్తున్న రహదారి ప్రధానంగా కర్నూలు జిల్లాను తెలంగాణలోని అలంపూర్ ప్రాంతంతో అనుసంధానిస్తుందన్నారు.. ఈ రోడ్డు వల్ల పంచలింగాల నుంచి అలంపూర్ వైపు వెళ్లే భక్తులకు మరియు స్థానిక వాహనదారులకు ప్రయాణ సమయం తగ్గుతుందన్నారు.. అంతే కాక ఏపీ, తెలంగాణ సరిహద్దు ప్రాంతాల మధ్య రవాణా సౌకర్యాలు మెరుగు పడతాయని ఆయన తెలిపారు

## నాగలాపురం సుంకుల పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న
# ఎంపీ బస్తిపాటి నాగరాజు సతీమణి జయసుధ



**కర్నూలు ప్రతినిధి, ఏప్రిల్ 07,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
మంగళవారం రోజుగూడూరు మండలం కే.నాగలాపురం గ్రామంలో వెలసిన గ్రామ దేవత శ్రీ సుంకుల పరమేశ్వరి అమ్మవారిని ఎంపీ బస్తిపాటి నాగరాజు సతీమణి జయసుధ దర్శించుకున్నారు..దర్శనార్థం ఆలయానికి చేరుకున్న ఆమెకు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు..అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు... దర్శనం అనంతరం ఆలయ అర్చకులు ఎంపీ సతీమణికి అమ్మవారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలను అందజేశారు.. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు నాగలాపురం మందుల సుంకన్న, పెంచికలపాడు కర్ణం చిన్న గిడ్డయ్య, కర్ణం యుగంధర్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

## సొంత గ్రామం పంచలింగాలలో పర్యటించిన
# కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూలు ప్రతినిధి, ఏప్రిల్ 07,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు మండలం లోని సొంత గ్రామం పంచలింగాలను అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తున్నట్లు కర్నూలుఎంపీ బస్తిపాటి నాగరాజు తెలిపారు.పంచలింగాల గ్రామంలో పర్యటించిన ఆయన, ఎంపీ నిధులు, ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులతో నిర్మిస్తున్న సీ.సీ రోడ్లు, డ్రైనేజజీ లతో పాటు, శిథిలావస్తకు చేరుకున్న పశు వైద్యశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీ ని కలిసిన గ్రామస్థులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా, సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.. అనంతరం ఎంపీ మాట్లాడుతూ త్వరలోనే పంచలింగాల గ్రామం రూపు రేఖలు మారబోతున్నాయన్నారు.ఇక గ్రామ పంచాయితీ స్థలంలో కొన్ని అనివార్య కారణాలతో కొన్ని సంవత్సరాలుగా ఓ ఆలయ నిర్మాణం నిలిచిపోయిందని, వాటి స్థానంలో కొత్త పశు వైద్యశాలను నిర్మిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రామ టీడీపీ నాయకులు, రోడ్డు కాంట్రాక్టర్ నాగేష్ పాల్గొన్నారు

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం
## డాక్టర్ శ్రీనివాసులు బాబు ఆధ్వర్యంలో




**పెద్దవడుగూరు ఏప్రిల్ 07: రిపబ్లిక్ న్యూస్**
పెద్దవడుగూరు మండలం క్రిష్టిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డాక్టర్.శ్రీనివాస్ బాబు, డాక్టర్.త్రివేణి ఆధ్వర్యం లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ర్యాలి నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విజ్ఞానానికి అండగా నిలుద్దాం ఆరోగ్యం కోసం కలిసి పనిచేద్దాం అని పిలుపు ఇవ్వడం జరిగినది.ఆరోగ్యమే - మహాభాగ్యం, ఆరోగ్యానికి మించిన సంపద లేదు.ఇంటి వంట ఆరోగ్యానికి మంచిది.ప్రతి రోజూ వ్యాయామం చేయాలి ఆరోగ్యకరమైన ఆహారం ఆనందకరమైన జీవితం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఎంపీహెయో రాము, సూపర్వైజర్ ఓబుళమ్మ , ఫార్మసిస్ట్ జయలక్ష్మి గుత్తి టీబీ యూనిట్ సూపెర్వైసోర్స్ మన్సూర్ , దాసు, మ్మెలప్స్ అంమ్స్ హెల్త్ అసిస్టెంట్స్ అశా కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చిప్పగిరి లో ఉత్కంఠ భరితంగా ముగిసిన కబడ్డీ పోటీలు





**చిప్పగిరి, ఏప్రిల్, 07, (రిపబ్లిక్ న్యూస్)**
చిప్పగిరి నందు కబడ్డీ పోటీలు మంగళవారం ఉత్కంఠ భరితంగా కబడ్డీ పోటీలు ముగిశాయి, మండల కేంద్రమైన చిప్పగిరిలో భం భం స్వామి ఊరుసు సందర్భంగా గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలు రెండు రోజుల పాటు రసవత్తరంగా సాగి, చివరికి విజేతలను నిర్ణయించారు.
పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో జట్లు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించగా, ఫైనల్ పోటీ అద్దిగేరి జట్టు, మండల కేంద్రానికి చెందిన ఎస్కే బాయ్స్ జట్టు మధ్య ఉత్కంఠభరితంగా జరిగింది. ప్రేక్షకుల కేరింతల మధ్య జరిగిన తుది పోటీలో అద్దిగేరి విజేత జట్టు అద్భుతమైన ఆటతీరుతో తొలి స్థానాన్ని కైవసం చేసుకుంది. సూది పోరులో ఓడిన ఎస్కే బాయ్స్ చెట్టు రెండో స్థానంలో నిలువగా,మూడో స్థానాల కోసం కూడా జట్లు పోటీ పడి ఆకట్టుకున్నాయి.పోటీల ముగింపు సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో స్పాన్సర్లు పాల్గొని విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా రూ.5000ను వైఎస్సార్సీపీ యువనేత కొండ పెద్దన్న ప్రదానం చేయగా, రెండో బహుమతిగా రూ.3000ను విజయ విఠల పాఠశాల యాజమాన్యం యూసుఫ్, చంద్రమోహన్‌లు సంయుక్తంగా అందజేశారు. మూడో బహుమతిగా రూ.1500ను నిర్వాహకులు విజేత జట్టుకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీలు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత పెద్ద స్థాయిలో పోటీలు నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు.పోటీలకు పెద్ద ఎత్తున ప్రేక్షకులు హాజరై క్రీడాకారులను ఉత్సాహపరిచారు. మొత్తం కార్యక్రమం విజయవంతంగా ముగియడం పట్ల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు.

# మహిళలు రాజకీయంగా రాణించాలి

## రాబోయే ఎన్నికల్లో మహిళల సంఖ్య గణనీయంగా పెంపు





**అనంతపురం సంక్షేమం, ఏప్రిల్ 07,( రిపబ్లిక్ న్యూస్ ):**
మహిళలు రాజకీయంగా రాణించాలని, రాబోయే ఎన్నికల్లో మహిళల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నగరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి ఆధ్వర్యంలో మహిళా విభాగం ఆత్మీయ సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వరుదు కళ్యాణి, జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ మనోహరి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయగిరిజమ్మ హాజరయ్యారు.

**కుటుంబం బాగుపడాలన్నా మహిళల పాత్ర ఎంతో కీలకం**
ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఒక కుటుంబం బాగు పడాలన్నా, సమాజం బాగుండాలన్న మహిళల పాత్ర ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు.సమాజంలో మహిళల ప్రాధాన్యత పెరిగిందని, రాజకీయ అవకాశాలు కూడా పెరగబోతున్నాయని, రానున్న ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్లు అమల్లోకి వస్తే శాసనసభ, పార్లమెంట్‌లో ప్రాతినిథ్యం పెరుగుతుందన్నారు. అందులో భాగంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల్లో విద్యార్థి, యువజన, మహిళ విభాగాల పాత్ర ఎంతో కీలకమని సూచించారు. వైఎస్ జగన్ పాలనలో మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేసి, సామాజికంగా, ఆర్థికంగానే కాకుండా రాజకీయ అవకాశాలు కల్పించారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలపై దాడులు, అఘాయిత్యాలు పెరిగిపోయాయన్నారు. అంతేకాక అనంతపురంలో గిరిజన విద్యార్థిని హత్య, రామగిరి మండలం ఏడుగుర్రాపల్లిలో దళిత విద్యార్థిని, హిందూపురంలో అత్తాకోడళ్లపై అఘాయిత్యాలు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండాపోయిందని దుయ్యబట్టారు.

**కూటమి వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలి**
సోషల్ మీడియాను బలమైన ఆయుధంగా చేసుకుని ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన మంచిని చెప్పుకోవడంలో మనం విఫలమయ్యాం. మన పార్టీ ఓడిపోయినా ప్రజాబలం మాత్రం తగ్గలేదని, వైఎస్ జగన్ ఎక్కడకు వెళ్లినా ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందన్నారు.ఇచ్చిన హామీలు అమలు చేయడంలో చంద్రబాబు పూర్తిగా విఫలం అయ్యారని, అయితే ప్రజల్లో వైఎస్ఆర్‌సీపీ అంటే నమ్మకం ఉంది. భవిష్యత్‌లో అందరూ కీలకపాత్ర వహించాలన్నారు.
సమాజంలో కొందరు ఆలికి, చెల్లికి మధ్య తేడా లేకుండా జర్నలిజం చేస్తూ... పత్రికలను అడ్డంపెట్టుకుని మనపై బురద జల్లాలని చూస్తున్నారని, ప్రజాస్వామ్య పద్ధతిలో అందరూ ఇలాంటి ఘటనలను ఖండించాలన్నారు.
మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అధికారంలోకి తీసుకురావడానికి మనమంతా ఐక్యంగా ఉండాలి.
రాష్ట్రం బాగుండాలంటే వైసీపీ అధికారంలోకి రావాలి. పేదలకు, మహిళలకు మంచి జరగాలంటే వైఎస్ జగన్ సీఎం కావాలి. రానున్న ఆగస్టు, సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ బలాన్ని చూపిద్దాం అని అన్నారు.
వైసీపీ మద్దతుదారుల ఓట్లను కూడా తొలగించే ప్రమాదం ఉంది కనుక అందరూ అప్రమత్తంగా ఉండాలని,మహిళలు రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించాలని పేర్కొన్నారు.

# రైతులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించాలి

**వేసవిలో త్రాగునీరు సమస్యలు రాకూడదు**

**పెండింగ్‌లో ఉన్న విద్యుత్ కనెక్షన్లను మంజూరు చేయాలి**

**పీఎం సూర్య ఘర్ మీద క్యాంపెయిన్ చేపట్టాలి**

**రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్**






**అనంతపురం విద్యుత్తు, ఏప్రిల్ 07,(రిపబ్లిక్ న్యూస్):**
రైతులకు నాణ్యమైన విద్యుత్ సేవలను అందించాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం అనంతపురం నగరంలోని ఏపీఎస్పిడిసిఎల్ కార్యాలయంలో విద్యుత్ శాఖలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పథకాల పురోగతి, సానుకూల ప్రజా అవగాహనపై విద్యుత్ శాఖ సమీక్షా సమావేశాన్ని మంత్రి పయ్యావుల కేశవ్ నిర్వహించారు. అందులో భాగంగా ఆర్డీఎస్ఎస్ పథకం, వేసవిలో విద్యుత్ సరఫరా, కొత్త వ్యవసాయ సర్వీసులు, సమస్యలు, పీఎం సూర్య ఘర్, తదితర అంశాలపై మంత్రి సమగ్రంగా సమీక్ష చేశారు.

**ఆర్డీఎస్ఎస్ పథకం ద్వారా త్రీఫేస్ విద్యుత్ సరఫరా**
ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ 11 కెవి ఆర్డీఎస్ఎస్ పథకం ద్వారా త్రీఫేస్ విద్యుత్ సరఫరా కోసం 329 ఫీడర్ల పరిధిలో 746 గ్రామాలను కవర్ చేస్తూ పనులు చేపట్టగా, ఇందులో 110 ఫీడర్ల పరిధిలో పనులు పూర్తి చేయగా, మరో 129 ఫీడర్ల పరిధిలో పనులు మొదలు పెట్టాల్సి ఉండగా, మరో 90 (డబ్ల్యూ యు పి) ఫీడర్ల పనులు జరుగుతున్నాయని, ఆయా ఫీడర్ల పరిధిలో కార్యచరణ ప్రణాళిక తయారు చేసుకోవాలని, ఈ వేసవిలోనే మొత్తం పనులు పూర్తి చేసుకోవాలన్నారు. ఆర్డిఎస్ఎస్ పనులు పూర్తిగా చేపట్టేందుకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇంకా ఎన్ని ఫీడర్ల పరిధిలో పనులు చేయాల్సి ఉంది, ఏ ఫీడర్ ను ఎప్పటిలోపు పూర్తిచేస్తారు అనేది నివేదిక అందజేయాలన్నారు.

**విద్యుత్ సిబ్బంది కొరతను వెంటనే భర్తీ చేయాలి**
పీఎం సూర్య ఘర్ మీద క్యాంపెయిన్ చేపట్టాలన్నారు. సూర్య ఘర్ కింద మొత్తం 12,268 సర్వీసులు రిజిస్టర్ చేసుకోగా, అందులో 3,064 సింక్రనైజ్డ్ కాగా, 2,721 మందికి సబ్సిడీ అందించడం జరగగా, ఈ కార్యక్రమం కింద ఎప్పటికప్పుడు గట్టిగా మానిటర్ చేయాలని ఆదేశించారు. పీఎం కుసుమ్ పథకం కింద జిల్లాలోని అన్ని వ్యవసాయ విద్యుత్ 11కెవి ఫీడర్లను సోలరైజ్ చేసి సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా రైతులకు నాణ్యమైన పగటి పూట 9 గంటల సరఫరా ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి గ్రామం, మండల కేంద్రాలల్లో అధికారులు పరిశీలించి అవసరమైన విద్యుత్ నియంత్రికలను ఏర్పాటు చేయాలన్నారు. రానున్న వేసవి దృష్ట్యా విద్యుత్ అంతరాయం లేకుండా క్షేత్ర స్థాయి సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ విద్యుత్ అంతరాయాలను వెంటనే పరిష్కరించాలన్నారు. విద్యుత్ సిబ్బంది కొరతను అవసరమైన చోట వెంటనే భర్తీ చేయాలన్నారు.

**విద్యుత్ సరఫరాలో అంతరాయాలు కలగకూడదు**
వేసవిలో త్రాగునీరు, విద్యుత్ సరఫరాలో సమస్యలు రాకూడదన్నారు. ఎక్కడైనా సమస్యలు వస్తే తక్షణమే దృష్టి పెట్టాలని, ఎక్కడా కూడా ఇబ్బందులు రాకుండా జెఈ, డిఈలు బాధ్యత వహించాలన్నారు. వేసవిలో పెరిగే విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరాలో ఎలాంటి అంతరాయాలు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను వెంటనే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. న్యూ అగ్రికల్చర్ సర్వీసెస్ మంజూరుపై దృష్టి పెట్టాలని, రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పుకోరాదని, ఎప్పుడిస్తారు అనేది వారికి స్పష్టంగా తెలపాలన్నారు.
జిల్లాలో విద్యుత్ సరఫరాలో మరింత పురోగతి రావాలన్నారు. శాఖ పరిధిలో రాబోయే 3 నెలలు, 6 నెలలు, 9 నెలలు మరియు ఒక సంవత్సర కాలానికి సంబంధించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. దాదాపు 70-80 ఏళ్ల క్రితం నాటి పాత విద్యుత్ లైన్లను గుర్తించి, వాటిని పూర్తిగా ఆధునీకరించాలని నిర్ణయించామన్నారు. జిల్లావ్యాప్తంగా ఓవర్‌లోడ్ ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్లు మరియు ఫీడర్లను గుర్తించి, వాటి సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

**హంద్రీనీవాపై రూ. 3,800 కోట్లు ఖర్చు పెట్టాం**
తుంగభద్ర డ్యాం గేట్ కొట్టుకుపోతే పారే నీళ్లలోనే గేట్ పెట్టాం.. పంటలు కాపాడామన్నారు. ఒకే సీజన్ లో టెండర్లు పిలిచామని, గేట్లు పెడుతున్నామని, 3 నెలల్లో 33 గేట్లను దేశంలో ఎవరూ పెట్టలేదని, ఇప్పటికే డ్యాంకి 18 గేట్లు పెట్టామని, మిగిలినవి నెల రోజుల్లో పెడతామన్నారు. హంద్రీనీవాపై 3,800 కోట్లు ఖర్చు పెట్టాం, పూర్తి చేసామన్నారు. విద్యుత్ చాలా ముఖ్యమైన శాఖ.. మీరు పనిచేయని రోజులు మిమ్మల్ని తిడతారు.. జిల్లా రాష్ట్రానికి రోల్ మోడల్ కావాలన్నారు. రాష్ట్రానికి మంత్రిని అయినా జిల్లాకు కూలిగానే పనిచేస్తానన్నారు. జిల్లాలో ప్రజలకు, రైతులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సేవలను అందించాలని, వ్యవస్థను బాగుపరచాలని తాము పనిచేస్తున్నామని, విద్యుత్ అధికారులు కూడా అలాగే పనిచేయాలన్నారు. లైన్మెన్లు, పోల్ టు పోల్ వర్కర్లు పరిస్థితి ఏంటి అనేది స్టడీ చేసి నివేదిక ఇవ్వాలన్నారు. అద్భుతాలు చేయగలిగే శక్తి అధికారులకు ఉందని, చేయడం లేదని, అధికారుల పనితీరులో పురోగతి రావాలన్నారు. ఈ సందర్భంగా సానుకూల ప్రజా అవగాహనలో కూడా మరింత పురోగతి తీసుకువచ్చేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో ఏపీఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రిశేఖర్, ఈఈలు రమేష్, కళ్యాణ్ చక్రవర్తి, పద్మనాభ పిళ్ళై, శ్రీకాంత్ రెడ్డి, రవిశంకర్, ఏడిలు, జేఈలు, ఏఈలు, షిరిడి సాయి ఎలక్ట్రికల్స్, అదాని పవర్ కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాలోని వివిధ గ్రామాలలో భూముల రీ సర్వే పారదర్శకంగా చేపట్టాలి..

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం డిమాండ్

**కర్నూలు ప్రతినిధి, ఏప్రిల్ 07,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
మంగళవారం రోజు కర్నూలు జిల్లాలో గ్రామాలలో పొలంభూముల రీ సర్వే పారదర్శకంగా చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథంగారు , ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కల్లూరు మండల కార్యదర్శి బి బి రాముడు కల్లూరు మండల తాసిల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం గారు మాట్లాడుతూ
కర్నూలు జిల్లాలోని గ్రామాల్లో ఈ సర్వే భూ రిసర్వే చేపట్టిన గ్రామాల్లో చాలా సమస్యలు ఉండడం వలన రైతుల భూములకు పట్టాదారు పాస్బుక్కులు ఇవ్వకుండా ఆన్లైన్ లో లేకుండా సమస్యలున్న రైతులు మండల కార్యాల యాల చుట్టూ తిరగడం పరిపాటయిపోయింది పరిష్కారం చేయవలసిన అధికారులకు కొంతమంది వారి చేతివాటం చూపిస్తూ డబ్బులు దండుకుంటున్నారని



అధికారం ఉండి రైతుల భూ సమస్యలు పరిష్కారం చేయడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించడం లేదని దీనివల్ల ప్రతిష్టాత్మకంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన భూ సర్వే కు ఫలితం ఉండదు కావున ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రెవెన్యూ అధికారులు భూ సర్వే లో తలెత్తిన సమస్యలు పరిష్కరించాలని రైతుల పొలాల రీ సర్వే పాదరసంగ చేపట్టాలని, అనవసరంగా రైతు పొలంలో హద్దులు ఎక్కువ తక్కువ చూపరాదు మరియు కొలతలు కొల్చారం అంటే అధికారులు రాళ్లు పాతి పొలం యొక్క హద్దులు చూపించాలి గ్రామాలలో రైతులకు వచ్చే సమస్యలను రెవిన్యూ అధికారుల సామరస్య పూర్వకంగా పరిష్కరించాలి. అలాగే ఈ భూ సమస్య ఆధారంగా రైతులను డబ్బులు అడిగి ఆర్థిక ఇబ్బందులు పెట్టకూడదని వారన్నారు. కల్లూరు తాసిల్దార్ ను కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కల్లూరు మండల రైతునాయకులు పుల్లన్న,భాష, బోయ వెంకట్ స్వామి, బోయ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# బంగారుపేటలో నాటు సారా పై కఠిన దాడులు - అవుట్‌పోస్ట్ ఏర్పాటు

## నిరంతర నిఘా, అవగాహన కార్యక్రమాలతో నిర్మూలనకు ఎక్సైజ్ శాఖ చర్యలు

**కర్నూలు క్రైమ్ బ్యూరో (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 7)**
జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారుల ఆదేశాల మేరకు బంగారుపేట పరిధిలో నాటు సారా తయారీ, నిల్వ మరియు విక్రయాలపై ప్రత్యేక దాడులు నిర్వహించబడినట్లు అధికారులు తెలిపారు. ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కే. చంద్రహాస్ ఆధ్వర్యంలో, ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ మరియు డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది కలిసి ఈ దాడులు చేపట్టారు. నాటు సారా పూర్తిగా నిర్మూలించేందుకు ముందస్తు చర్యగా బంగారుపేటలో ప్రత్యేక అవుట్‌పోస్ట్‌ను ఏర్పాటు చేశారు.
అదేవిధంగా బంగారుపేటతో పాటు తండాల ప్రాంతాల్లో నిరంతర నిఘా పెంచి పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు. ఇకముందు కూడా ఈ ప్రాంతాల్లో నిరంతర దాడులు








కొనసాగుతాయని స్పష్టం చేశారు. ప్రజల్లో నాటు సారా వల్ల కలిగే హానిపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని అధికారులు పేర్కొన్నారు. నాటు సారా తయారీ, రవాణా లేదా విక్రయాలపై ఎవరైనా సమాచారం ఉంటే సమీప అధికారులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. ఈ దాడుల్లో ఇన్స్పెక్టర్ కే. చంద్రహాస్, ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు, సబ్-ఇన్స్పెక్టర్లు కే. నవీన్ బాబు, ఇంద్రకిరణ్ తేజ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

. క్షయ వ్యాధి నుండి కోలుకుంటున్న 25 మందికి 35 వేల రూపాయల విలువ చేసే పోషకాహార సరుకుల కిట్ల పంపిణీ.
. ఐఎంఏ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం: నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్.
. క్షయ వ్యాధి రహిత భారత్ సాధించడమే లక్ష్యం: ఐఎంఏ జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు డాక్టర్ రవి కృష్ణ
. ప్రభుత్వాసుపత్రిలో నాణ్యమైన క్షయ వ్యాధి మందులు ఉచితంగా అందిస్తున్నాం: నంద్యాల క్షయ వ్యాధి వైద్యాధికారి డాక్టర్ అంకిరెడ్డి

**నంద్యాల ఏప్రిల్ 7 (రిపబ్లిక్ న్యూస్) :**
మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకుని,స్థానిక మధుమణి ఆసుపత్రి ప్రాంగణంలో నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో, నంద్యాల జిల్లా క్షయ వ్యాధి నివారణ కేంద్రం సమన్వయంతో క్షయ వ్యాధి నుండి కోలుకుంటున్న 25 మందికి నంద్యాల ఐఎంఏ వైద్యుల ఆర్థిక సహకారంతో మూడు నెలలకు సరిపడా 35 వేల రూపాయల విలువగల పోషకాహార సరుకుల కిట్లను అందజేయడం జరిగింది. నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసరావు అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ ఐఎంఏ కేంద్ర కమిటీ సభ్యులు,రాష్ట్ర మాజీ ఐఎంఏ అధ్యక్షులు,రాష్ట్ర ఐఎంఏ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ, నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి క్షయ వ్యాధి అధికారి డాక్టర్ అంకిరెడ్డి, ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి, నంద్యాల ఐఎంఏ మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి, కార్యదర్శులు డాక్టర్ సునీత, డాక్టర్ లలిత, ఐఎంఏ నంద్యాల కార్యవర్గ సభ్యులు డాక్టర్ చిత్తలూరు మణిదీప్ పాల్గొని పోషకాహార సరుకుల కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ క్షయ వ్యాధి రహిత భారతదేశం సాధించడమే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, వైద్య




సంఘాలు సంయుక్త కృషి చేస్తున్నాయని, క్షయ వ్యాధిగ్రస్తులు మందులతో పాటు పోషకాహార విలువలు గల ఆహారం తీసుకోవడం ద్వారా త్వరితగతిన కోలుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.
డాక్టర్ అంకిరెడ్డి మాట్లాడుతూ రోగులకు ఈ పోషకాహార సరుకుల కిట్లను స్వచ్ఛంద సంస్థల సహకారంతో జిల్లా క్షయ వ్యాధి నివారణ కేంద్రం సమన్వయంతో ప్రతినెల పంపిణీ చేస్తున్నామని,క్షయ వ్యాధి రోగులకు ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యంత నాణ్యమైన మందులను ఉచితంగా అందజేస్తున్నామని,బయట కొనుక్కోవలసిన అవసరం లేదని వివరించారు.
డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణ కు సహకరించిన నంద్యాల జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డాక్టర్ శారదా బాయ్ కి ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో నంద్యాల ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మహమ్మద్ రఫీ,ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి, నంద్యాల ఐఎంఏ మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి, కార్యదర్శులు డాక్టర్ సునీత, డాక్టర్ లలిత, ఐఎంఏ నంద్యాల కార్యవర్గ సభ్యులు డాక్టర్ చిత్తలూరు మణిదీప్, జిల్లా క్షయ వ్యాధి నివారణ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# ఒకే రాష్ట్రం ఒకే రాజధాని

## బిల్లు రాష్ట్రపతి ఆమోదం చారిత్రక గట్టం

## పట్టణ కోశాధికారి విజయలక్ష్మి

**ఎమ్మిగనూరు, ఏప్రిల్, 7,(రిపబ్లిక్ న్యూస్ ):**
ఒకే రాష్ట్రం ఒకే అమరావతి బిల్లు ని రాష్ట్రపాతి ఆమోదం రాష్ట్ర చరిత్రలో ఒక చారిత్రక ఘట్టం అని ఎమ్మిగనూరు పట్టణ కోశాధికారి సి.విజయలక్ష్మి సోషల్ మీడియా వేదికగా తెలిపారు. ఐదు సంవత్సరాలు గా అమరావతి లో చెట్లు మొలపించి అమెజాన్ అడివిని చేసిన నీచమైన చరిత్ర వైసీపీ అని దుయ్యాబట్టారు.బిల్లు ఆమోదం తో అమరావతి లో శరవేగంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమలతో వైసీపీ కి అంతిమ



ఘడియలు సమిపిస్తున్నాయి అని ఘాటుగా స్పందించారు. అమరావతి ని అడ్డుకోడానికి ఎన్ని ప్రయత్నాలు చేసిన ఫలించలేదు అని రెండవ ప్లాన్ గా 'మావిగన్' అనే పదాన్ని తీసుకోని వచ్చి మూడవ ప్లాన్ గా వై నాట్ 263 అని మతి భ్రమించి ప్రవర్తిస్తున్నారని ఆమె తెలిపారు.వేల ఎకరాలు భూమి ని స్వచ్ఛందంగా రైతులు మా నాయకుడి నమ్మకం పై ఇచ్చారంటే అది మా నాయకుడి పేస్ వాల్యూ అని స్వచ్ఛందంగా సెంటు భూమి ని రైతులతో తీసుకోలేని జగన్ పేస్ వాల్యూ గురించి మాట్లాడటం విడ్డురం అని ఆమె తెలిపారు. ఇది రైతుల విజయం అని రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు చేసుకుంటా ఉంటే వైసీపీ పరాన్నాజీవులతో విషం చిమ్మడం దుర్మార్గం అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ మావిగన్ అంటే ప్రజలు పారాగన్ అంటున్నారని ఆమె ఎద్దేవా చేశారు.

# గ్యాస్ లీక్‌తో ఘోర అగ్ని ప్రమాదం

## ఇల్లును కోల్పోయిన ఒంటరి మహిళ

## బాధితురాలిని ప్రభుత్వం ఆదుకోవాలి గ్రామస్తులు విజ్ఞప్తి

**రిపబ్లిక్ క్రైమ్, ఏప్రిల్ 07, శ్రీ సత్యసాయి**
నంబులపూలకుంట మండలం రంగనపల్లి గ్రామంలో మంగళవారం విషాదకర అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గ్యాస్ లీక్ కారణంగా ఒక్కసారిగా ఇంటిలో మంటలు చెలరేగి, క్షణాల్లోనే మొత్తం ఇల్లు అగ్నికి ఆహుతైంది. ఈ ఘటనలో ఇంట్లో ఉన్న గృహోపకరణాలు, దుస్తులు, అవసరమైన సామగ్రి అన్నీ పూర్తిగా కాలి బూడిదయ్యాయి.గ్రామానికి చెందిన ఒంటరి మహిళ లక్ష్మీదేవి కూలి పనులు



చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. ప్రమాదం జరిగిన సమయంలో ఆమె ఇంట్లో లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. అయితే జీవితాంతం కూడబెట్టుకున్న ఆస్తి ఒక్కసారిగా మంటల్లో కరిగిపోవడంతో ఆమె తీవ్ర విషాదంలో మునిగిపోయింది.మంటలను గమనించిన గ్రామస్తులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. నీటితో, ఇసుకతో అగ్నిని అదుపులోకి తీసుకురావడానికి శ్రమించినప్పటికీ అప్పటికే ఇల్లు పూర్తిగా దగ్ధమై భారీ నష్టం జరిగింది.ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర ఆందోళనను కలిగించింది. బాధితురాలైన లక్ష్మీదేవికి తక్షణ ఆర్థిక సహాయం అందించాలని, ప్రభుత్వం స్పందించి నివాసం కల్పించి, ఆ ఒంటరి మహిళను తక్షణమే ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఈతకు వెళ్లిన వ్యక్తి మృతి

**చౌడేపల్లి ప్రతినిధి ఏప్రిల్ 07 రిపబ్లిక్ న్యూస్**
ఈతకు వెళ్లిన వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం చౌడేపల్లిలో చోటు చేసుకుంది.పోలీసులు అగ్నిమాపక అధికారుల కథనం మేరకు... మండలంలోని చారాల పంచాయతీ ఓదుల పేటకు చెందిన చంద్రశేఖర్ రెడ్డి 37 తిరుపతిలో తన భార్యతో సహా ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటూ జీవిస్తున్నాడు. చౌడేపల్లి లో గంగ జాతర సందర్భంగా పొదలపల్లికి తన పెద్దమ్మ ఇంటికి వచ్చాడు ఈ క్రమంలో



మంగళవారం మధ్యాహ్నం చిట్టి రెడ్డి పల్లి చెరువు పీలేరు నందు గల ఓ వ్యవసాయ బావిలో తన స్నేహితులతో కలిసి ఈత కోసం వెళ్ళాడు అక్కడ ఈత కొడుతుండగా అకస్మాత్తుగా నీటిలోకి మునిగిపోయాడు. చుట్టుపక్కల ఉన్న స్నేహితులు బావిలోకి అప్పటికప్పుడే దూకి వెతుకుగా లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై చిన్న రెడ్డప్ప పుంగనూరు నందుగల రెస్క్యూ టీంకు సమాచారం అందించారు వారు వెంటనే స్పందించి వ్యవసాయ వద్దకు చేరుకొని దాదాపు అరగంట పాటు శ్రమించి చంద్రశేఖర్ రెడ్డి మృతదేహాన్ని వెలికి తీశారు .సమాచారం తెలిసిన వెంటనే గుర్తుపక్కల గ్రామస్తులు వారందరూ భావి వద్దకు వెళ్లారు.ఈ మేరకు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు రెస్క్యూ టీం సభ్యులు సుబ్రహ్మణ్యం, లోకేష్ రెడ్డి, సురేష్ బాబు, ప్రకాష్ ,ఆనందలు స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

# ముహూర్తం కార్యక్రమంలో పాల్గొన్న వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి

**కల్లూరు ప్రతినిధి, ఏప్రిల్ 07,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
కల్లూరు అర్బన్ : 28వ వార్డు లక్ష్మీపురం గ్రామంలో కృష్ణారెడ్డి కుమారుడు సురేష్ రెడ్డి ముహూర్తం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన వైయస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో 28వ వార్డు నాయకులు మాజీ కార్పొరేటర్ నారాయణ రెడ్డి ,సత్యం రెడ్డి ,గని రామలింగేశ్వర్ రెడ్డి , పందిపాడు శివశంకర్ రెడ్డి , దూపాడు నాగేశ్వర్ రెడ్డి ,అక్కిమి హనుమంత రెడ్డి ,ఎద్దుల శివారెడ్డి , సుబ్రమణ్యం ,బాబు ,తిరుమలేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# ఎస్సై పదోన్నతికి ఎంపిక పరీక్షలు ప్రారంభం

## కర్నూలులో కట్టుదిట్టమైన ఏర్పాట్లు -రాయలసీమ జోన్‌కు చెందిన 72 మంది హాజరు

## పరీక్షల నిర్వహణను పరిశీలించిన కమాండెంట్ దీపికా పాటిల్

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 7)**
పోలీసు శాఖలో పనిచేస్తున్న ఎఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్స్‌కు సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) పదోన్నతికి సంబంధించిన ఎంపిక పరీక్షలు కర్నూలు జిల్లా పోలీసు శిక్షణా కేంద్రంలో మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షల నిర్వహణ తీరును ఎపిఎస్పీ రెండవ బెటాలియన్ కమాండెంట్ శ్రీమతి దీపికా పాటిల్ ఐపీఎస్ పరిశీలించారు.కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ ఐపీఎస్ ఆధ్వర్యంలో, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పర్యవేక్షణలో ఈ పరీక్షలు జరుగుతున్నాయి. రాయలసీమ జోన్ పరిధిలోని మొత్తం 72 మంది అభ్యర్థులు ఈ పదోన్నతి పరీక్షలకు హాజరయ్యారు.

**ఇండోర్ పరీక్షలు:**
మొదటి రోజు నిర్వహించిన ఇండోర్ పరీక్షల్లో రెండు పేపర్లపై అభ్యర్థులను పరీక్షించారు.
పేపర్1: ఐపీసీ (భారతీయ శిక్షాస్మృతి), సీఆర్పీసీ (నేరప్రక్రియ కోడ్), భారతీయ సాక్ష్యాధారాల చట్టం,





**ప్రత్యేక స్థానిక చట్టాలు.**
పేపర్2: పోలీసు విధానం, విచారణ న్యాయం, వైద్య అంశాలు, నేర వైజ్ఞానిక శాస్త్రం, వేలు ముద్రలు, పాద ముద్రలు, శాస్త్రీయ సహాయం, నేరాల నివారణ వంటి అంశాలు.

**ఔట్‌డోర్ పరీక్షలు రేపు:**
ఏప్రిల్ 8న నిర్వహించనున్న ఔట్‌డోర్ పరీక్షల్లో డ్రిల్లు, ఆయుధాలపై పరిజ్ఞానం, నేరస్థల పరిశీలన, మౌఖిక పరీక్షలు (ఓరల్ టెస్ట్) వంటి అంశాలను పరీక్షిస్తారు.
ఈ పరీక్షల నిర్వహణకు డిటిసి ప్రిన్సిపల్ హుస్సేన్ పీరా, వైస్ ప్రిన్సిపల్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. పరీక్షల్లో ప్రతిభ కనబరచిన అభ్యర్థులకు సబ్ ఇన్స్పెక్టర్లుగా పదోన్నతులు కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ, డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం లక్ష్యం

## ఆర్టీసి డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం

## “డ్రగ్స్ వద్దు బ్రో” ప్రచారంలో భాగంగా 134 మంది డ్రైవర్లతో ప్రతిజ్ఞ సీఐ విక్రమ్ సింహా





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 7)**
డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణమే ప్రధాన లక్ష్యమని కర్నూలు నాల్గవ పట్టణ సీఐ విక్రమ్ సింహా తెలిపారు. ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా ఈగల్ సెల్ ఆధ్వర్యంలో, కర్నూలు ఎపిఎస్ ఆర్టీసి జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కళాశాలలో “డ్రగ్స్ వద్దు బ్రో” అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐ విక్రమ్ సింహా మాట్లాడుతూ, సమిష్టి కృషితోనే డ్రగ్స్‌ను సమాజం నుంచి పూర్తిగా నిర్మూలించగలమన్నారు. డ్రగ్స్ వ్యసనం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా “డ్రగ్స్ వద్దు బ్రో” పోస్టర్లను విడుదల చేశారు. అలాగే, ఆర్టీసి డ్రైవర్లతో డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు. అనుమానాస్పద పార్సిల్స్ లేదా వ్యక్తులపై వెంటనే 1972 నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. యువతను డ్రగ్స్ ప్రభావం నుంచి కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. కర్నూలు, అనంతపురం, సత్యసాయి, కడప జిల్లాలకు చెందిన సుమారు 134 మంది సీనియర్ డ్రైవర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీం హెడ్ కానిస్టేబుల్ ఎలిషా, ఏపీఎస్ఆర్టీసీ ట్రైనింగ్ కాలేజ్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సత్య ఎలక్ట్రానిక్ నందు మెగా లక్కీడ్రా





**కర్నూలు ప్రతినిధి, ఏప్రిల్ 07,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
మంగళవారం రోజున ప్రత్యేకంగా మార్చిలో ఏసి కోన్న ప్రతి కస్టమర్ ను పిలిపించడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి కర్నూలు జిల్లా నంద్యాల అనంతపూర్ జిల్లా ల ఏరియా మేనేజర్ మంజునాథ్ మరియు కర్నూల్ బ్రాంచ్ మేనేజర్ నాగరాజ్ పాల్గొనడం జరిగింది. అనంతరం కస్టమర్ తో లక్కీ డ్రిప్ తీయడం జరిగింది. ఈ లక్కీ డ్రిప్ ఫైనల్ విన్నర్ కర్నూల్ నగరానికి చెందినటువంటి కస్టమర్ దీ.శ్రేయసు విన్నర్ కావడం జరిగింది. ఈ విన్నర్ కి డబల్ డోర్ ఫ్రిడ్జ్ 25 వేల నుండి 30,000 వరకు విలువ గల డబల్ డోర్ ఫ్రిడ్జ్ ను గెలుచుకోవడం జరిగింది.. అదేవిధంగా కార్ ఛాంపియన్ వచ్చేసి ఈనెల 11వ తేదీన విజయవాడలోని సత్య ఎలక్ట్రానిక్స్ హెడ్ ఆఫీస్ నందు కార్ డ్రిప్ తీయడం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సేల్స్ మేన్స్ తదితరులు పాల్గొన్నారు

# లాకప్ డేత్ కేసులో బాధితులకు ఎట్టకేలకు న్యాయం చేకూరింది!

## మదురై కోర్టు తీర్పు ముమ్మాటికీ హర్షణీయం! -బుగ్గన మధుసూదన్ రెడ్డి సామాజిక విశ్లేషకుడు బేతంచెర్ల నంద్యాల జిల్లా

**బేతంచెర్ల ప్రతినిధి, ఏప్రిల్ 07,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
తమిళనాడులో కలకలం సృష్టించిన తండ్రీ కుమారుడి లాకప్ డేత్ కేసులో మదురై కోర్టు ఇచ్చిన సంచలన తీర్పు ఎంతైనా హర్షణీయం. ముఖ్యంగా ఎలాంటి నేర చరిత్ర లేని తండ్రీ కుమారుడిని అతి క్రూరంగా హింసించి చంపిన తీరు అత్యంత కిరాతకమైనది. అంతేకాదు మృతుల కుటుంబాలకు రూ 1.40 కోట్ల పరిహారం చెల్లించాలని మదురై కోర్టు ఆదేశాలు జారీ చేయడం ఎంతైనా సహేతుకమైన,న్యాయబద్ధమైన విషయమే. ఇక ఈ కేసు పూర్వపరాల విషయానికి వస్తే తండ్రీ కుమారుడు అయిన జయరాజ్,బెన్నిక్స్ లు మొబైల్ దుకాణం నిర్వహించేవారు. కోవిడ్ సమయంలో వీరు లాక్ డౌన్ నిబంధనలను ఉల్లంఘించి ఎక్కువ సేపు షాపు తెరిచారన్న ఆరోపణలతో వారిని అరెస్ట్ చేసి తీవ్రంగా వేధించి కొట్టడంతో వారు ఆ దెబ్బలు తట్టుకోలేక జూన్ 22,23 తేదీల్లో వారిరువురు కూడా మృత్యువాత పడ్డారు. అయితే ఆ తరువాత సీబీఐ వారు నిర్వహించిన దర్యాప్తులో ఇది అవాస్తవమని తేలింది. అదేవిధంగా వీరురువురిని 2020 జూన్ 19న తుత్తుకూడి జిల్లా సత్తాన్ కులం పోలీసులు వారిని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ముఖ్యంగా ఈ అత్యంత క్రూరమైన ఘటనపై సర్వత్రా నిరసనలు వెల్లువెత్తడంతో మొత్తం 10మంది పోలీసులపై కేసు



నమోదు చేసి క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు. అన్నింటికి మించి ఈ లాకప్ డెత్ కేసులో ఇంతమంది పోలీసులకు మరణశిక్ష వేయడం దేశ న్యాయ చరిత్రలో ఇదే తొలిసారి. అంతేకాదు మద్రాసు హైకోర్టుకు అందిన సమాచారం ప్రకారం మృతులు జయరాజ్,బిన్నిక్స్ లపై పోలుసులు మోపిన ఆరోపణలు అవాస్తవమని దర్యాప్తులో సీబీఐ తేల్చడంతో పాటు ఈ కేసులో ఓ మహిళా కానిస్టేబుల్ ఇచ్చిన వాంగ్మూలం ఎంతో కీలకంగా మారింది. తండ్రీ కుమారుడిని పోలీసులు రాత్రంతా కొడుతూనే ఉన్నారని,లాఠీలపై,బల్లలపై రక్తపు మరకలు ఉన్నాయని ఆమె సీబీఐ వారికి వెల్లడించారు. అంతేందుకు ఈ కిరాతక ఘటన బయటకు రాకుండా ఉండేందుకు పోలీసులు సీసీ కెమెరా రికార్డింగ్ లు, ఆటోమేటిక్ గా డిలీట్ అయ్యేలా సెట్ చేసినారని సీబీఐ దర్యాప్తులో తేలింది. ఈ అత్యంత బలమైన ఆధారాలన్నింటితోనే కోర్టులో చార్జీషీట్ దాఖలు చేసి,సుదీర్ఘ విచారణ జరిపి మదురై కోర్టు ఎట్టకేలకు ఆరేళ్ళ తరువాత ఈ పెను సంచలన తీర్పు వెల్లడించింది. ఏదిఏమైన చట్టం దృష్టిలో అందరూ సమానమే, తప్పు ఎంతటి వారు చేసిన రుజువు అయ్యితే మాత్రం శిక్ష అనుభవించాల్సిందే అనే నిగూడ వాస్తవం మరోసారి రుజువైంది. దీన్నిబట్టి ఎంతటివారైనా చట్టంతో చెలగాట మాడితే,చట్టం తమ చుట్టంగా భావిస్తే ఇలాంటి చేదు ఫలితాలను చవిచూడటమే కాదు, తీవ్ర కఠినమైన శిక్షలకు సైతం గురికావాల్సి రావడం తథ్యం. ఏమైనా ఇలాంటి స్ఫూర్తిదాయక తీర్పు అధికార దర్పం,అహంభావంతో కళ్ళు మూసుకుపోయి సామాన్యులపై జూలూమ్ చలాయిస్తూ తాము ఏమి చేసిన చెల్లుతుంది అనే దుర్మార్గపు శైలితో ఏదో తెలిసో తెలియకో చేసిన తప్పు మూలాన వారిపట్ల అత్యంత కిరాతకంగా వ్యవహరించే కొంతమంది పోలీసు వారికి మదురై కోర్టు ఇచ్చిన ఈ అత్యంత సాహసోపేతమైన తీర్పు ఓ చెంపపెట్టు,కనువిప్పు వంటిది కూడా. న్యాయం మరో పదికాలాల పాటు వర్ధిల్లాలి. నిర్దోషులకు ఎలాంటి పరిస్థితుల్లో శిక్ష పడకూడదు

# అడ్వకేట్ కత్తి సుబ్బరాయుడు కి ఘన సన్మానం.



**ఓబులవారిపల్లి ఏప్రిల్ 7 రిపబ్లిక్ న్యూస్.**
రాజంపేట పట్టణంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా జనసేన పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ అడ్వకేట్ కత్తి సుబ్బరాయుడు ఎన్నికైన సందర్భంగా ఆయనను జనసేన పార్టీ కార్యాలయం ఎల్లటూరు భవన్లో రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జి ఎల్లటూరు శ్రీనివాసరాజు ప్రత్యేకంగా అభినందించి ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ, జనసేన పార్టీ అభివృద్ధికి కత్తి సుబ్బరాయుడు అందిస్తున్న సేవలు, కృషి ప్రశంసనీయం అని తెలిపారు. భవిష్యత్తులో కూడా పార్టీ బలోపేతానికి ఆయన మరింత కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శివరామ రాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండెం అబూబకర్, జనసేన పార్టీ నాయకులు కోలాటం హరికృష్ణ, చలపతి, కొండ హరి, ఆకుల చలపతి , పూల లక్ష్మీ నరసయ్య, పత్తి నారాయణ ,గాజుల కులాయప్ప, మౌల ,పిచ్చయ్య నాయుడు , సాంబారు రాజశేఖర్ ,చింతల రామకృష్ణ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కత్తి సుబ్బరాయుడు గారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.





# ఎండాకాలంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు జాగ్రత్తలు తప్పనిసరి

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కర్నూలు మెడికల్ కాలేజీలో అవగాహన కార్యక్రమాలు




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 7)**ఎండవేడిమి మరియు మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో గర్భిణీలు, బాలింతలు మరియు చంటి పిల్లలను ప్రత్యేకంగా జాగ్రత్తగా చూసుకోవాలని కర్నూలు మెడికల్ కాలేజీ అడిషనల్ డీఎంఈలు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కర్నూలు మెడికల్ కాలేజీలో కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత వారం రోజులుగా విద్యార్థుల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించేందుకు ఆర్ట్ కాంపిటీషన్, క్విజ్, ఎలక్యూషన్ పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ రోజు జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొని పోటీల్లో విజేతలకు సర్టిఫికెట్లు అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, “ఆరోగ్యమే మహాభాగ్యం” అనే సందేశాన్ని గుర్తు పెట్టుకోవాలని సూచించారు. ప్రత్యేకంగా ఎండాకాలంలో చంటి పిల్లలు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, తగినంత నీరు త్రాగడం, సూర్యరశ్మి నుంచి రక్షణ పొందడం, శుభ్రమైన ఆహారం తీసుకోవడం వంటి విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని వివరించారు. అదేవిధంగా ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు కాలేజీ ప్రాంగణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని ఆరోగ్య సందేశాలను ప్రజలకు చేరవేశారు. “స్వచ్ఛత ఆరోగ్యానికి పునాది”, “నిరోధమే ఉత్తమ చికిత్స” అనే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిందియా శుభప్రద, ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ అరుణ, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రేణుక, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ పుష్పలత, డాక్టర్ ప్రవీణ, డాక్టర్ వైష్ణవి, డీసీహెచ్ఎస్ డాక్టర్ స్వర్ణకుమారి, లెక్చరర్ సురేష్ కుమార్ తదితరులు, పీజీ, యూజీ విద్యార్థులు పాల్గొన్నారు.





# ప్రతి నీటి చుక్కను భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోండి

## నీటి భద్రత కార్యక్రమంపై కలెక్టర్ డా.ఏ.సిరి సమీక్ష -చెరువుల పునరుద్ధరణ, భూగర్భ జలాల పెంపుపై దృష్టి





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 7)**
జిల్లాలో ప్రతి నీటి చుక్కను భూమిలోకి ఇంకిపోయేలా చేయడం ద్వారానే “నీటి భద్రత” సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ నుండి “నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమం”పై జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. భూగర్భ జలాలను పెంచేందుకు బోర్‌వెల్స్‌తో పాటు ఇతర మార్గాలను వినియోగించాలన్నారు. ప్రీ-మాన్సూన్ నీటి మట్టాన్ని 6 మీటర్లకు తగ్గించిన నేపథ్యంలో నీటి వినియోగంలో మరింత జాగ్రత్త అవసరమన్నారు.

పాత చెరువులు, ఫీడర్ ఛానల్స్, కాలువలను పునరుద్ధరించడంతో పాటు పూడికతీత, చెత్త తొలగింపు పనులు చేపట్టాలని ఆదేశించారు. ఒక చెరువు నుంచి మరొక చెరువుకు అనుసంధానం కల్పించడం ద్వారా నీటి వృథాను తగ్గించవచ్చన్నారు. జిల్లాలో ప్రతి ట్యాంకు, ఫీడర్ ఛానల్ సమర్థవంతంగా పనిచేయాలని, వర్షపు నీరు నిల్వ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మునిగే ప్రాంతాల్లో తాత్కాలిక నీటి నిల్వ కేంద్రాలు ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలన్నారు. ఉపాధి హామీ పథకశీ (ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ) కింద ఈ పనులను అనుసంధానం చేయాలని తెలిపారు. ఏప్రిల్ 12 నాటికి పనులను గుర్తించి, 15 నాటికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. తుంగభద్ర ఉపనది పరిధిలో ఉన్న చెరువుల క్యాస్కేడ్ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, ప్రతి గ్రామ పంచాయతీకి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. పాడైపోయిన చెరువులను గుర్తించి పునరుద్ధరణ చేపట్టడం అత్యవసరమన్నారు. జిల్లాలో ప్రస్తుతం భూగర్భ జల మట్టం సగటు 6.6 మీటర్లుగా ఉందని, కోసిగి మండలంలో ఇది మరింత లోతుకు పడిపోయిందని తెలిపారు. పెద్దకడుబూరులో మాత్రం పరిస్థితి మెరుగ్గా ఉందన్నారు. రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా బహుళ పంటలు, పశుపోషణ, డ్రిప్ ఇరిగేషన్ విధానాలు అవలంబించాలని సూచించారు. చెక్‌డ్యామ్‌లు, చెరువు కట్టలు మరమ్మతులు, వాగుల ఆక్రమణల తొలగింపు వంటి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ గత పదేళ్లలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కింద చేపట్టిన నీటి సంరక్షణ పనులన్నింటినీ గుర్తించి, గ్రామాల వారీగా చెరువులు, కాలువలు, వాటర్‌షెడ్ నిర్మాణాల జాబితా సిద్ధం చేయాలని సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డ్వామా పీడీ నరసింహ రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రాజకీయం కోసం అభివృద్ధికి మోకాలడ్డరాదు !

**ఏప్రిల్ 07 రిపబ్లిక్ న్యూస్**

రాజకీయాలు వేరు..అభివృద్ధి వేరు. ఈ రెంటిని కలగలిపి చూస్తే..అభివృద్ధి వెనక్కి పోతుంది. తెలంగాణలో మూసీ ప్రక్షాళన విషయంలో ఇదే జరుగుతోంది. ఎపిలో అమరావతి విషయంలనూ ఇదే కనిపిస్తోంది. తెలంగాణలో మూసీ ప్రక్షాళన చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి పట్టుదలతో ఉన్నారు. ఇప్పుడు చూపిన నమూనా ప్రకారం ముందుకు వెళితే మంచిదే. అదేవిధంగా నిర్వాసితులకు ఉత్తమ ప్యాకేజీ, వారు ఆనందపడిపోయేలా ఉండాలి. ఇల్లుకు ఇల్లు, జాగాకు జగా అందాలి. మూసీని ప్రక్షాళన చేయడంలో ఎవ్వరికీ అభ్యంతరం ఉండదు. అలాగే మురుగనీటిని ఎలా, ఎక్కడికి తరలిస్తారన్నది కూడా పెద్ద సమస్య. హైదరాబాద్ మురుగునీటిని ఇంతకాలం మూసీలో పారబోస్తున్నారు. దానికి ప్రత్యామ్నాయం చూపాలి. ఇకపోతేమూసీ ప్రక్షాళనను వ్యతిరేకిస్తున్న బిఆర్ఎస్, బిజెపిలు ప్రత్యామ్నాయాలు చూపడం లేదు. ఇలా చేద్దామని సలహాలు ఇవ్వడం లేదు. ఎందుకంటే ఇది రాజకీయం. రాజకీయాన్ని అభివృద్ధితో ముడిపెట్టడం వల్లనే మూసీ ప్రక్షాళనను ఈ రెండు పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ తెలంగాణ అడుక్తికునేలా చేసింది. ఇలాంటి రాజకీయాల వల్లనే తెలంగాణ మరింత వెనకబాటుకు గురవుతుంది. ఇకపోతే అమరావతి విషయంలో జగన్, ఆయన అనుచరగణం చేస్తున్న విమర్శలు, రాజకీయాలు చూస్తుంటే..ఇలాంటి నాయకులు ఉన్నందుకు సిగ్గుపడాలి. అమరావతి రాజధాని నిర్మాణం అవసరం. కానీ అసలు రాజధానే అవసరం లేదంటున్న వారు రాజకీయాల్లో ఉండడానికి లేదు. 2019 ఎన్నికల్లో 151 సీట్ల భారీ మెజారిటీని జగన్ మోహన్ రెడ్డికి కట్టబెడితే చేసిందేమిటి. ఆనాడు మావిగన్ ఆలోచన ఎందుకు రాలేదు. ఆనాడు మడు రాజధానులంటూ ఎందుకు ఊరేగారు. రాజధాని అవసరం లేదన్న వారు ఐదేళ్లు కాలయాపన చేశారు. అప్పటి నుంచి జగన్ రాజకీయ నిజస్వరూపం వెల్లడవుతూ వచ్చింది. ప్రజలకు ఆయన ఏమిటో బోధ పడింది. కక్షలు, కార్పణ్యాలు, అసూయా ద్వేషాలతో ఐదేళ్లపాటు సాగించిన పాలనతో ప్రజలకు చైతన్యం వచ్చి ఉండాలి. ఎందుకంటే ఇలాంటి నేతను మోసినందుకు సిగ్గుపడాలి. రాజకీయాల్లో వైఫల్యాలను గుణపాఠాలుగా మలచుకొని ముందుకు సాగాలి. కానీ ఇక్కడ బిఆర్ఎస్, అక్కడ జగన్ పార్టీకి ఇవేవీ కానరావడం లేదు. ఇప్పటికీ ఈ రెండు పార్టీల నేతలకు జ్ఞానోదయం కావడం లేదు. వారికి కావలసిందల్లా అధికార పీటం తప్ప, అభివృద్ధి కాదు. భజనపరులు చుట్టూ ఉంటే అధికారంలో ఉన్నప్పుడు ప్రజా వ్యతిరేకత





కనిపించదు. ప్రజలకు డబ్బు పంచితే గంపగుత్తగా ఓట్లు పడతాయని లెక్కలు వేసుకున్న నేటి విపక్ష నేతలు ఆనాడు మళ్లీ తమదే అధికారం అని ఢంకా బజాయించారు. అందుకే అధికారంలో ఉన్నప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకుని పాలన చేయాలి. ఇప్పుడు రేవంత్ రెడ్డి అయినా అదే చేయాలి. ఎందుకంటే భూకబ్జాలపై వస్తున్న ఆరోపణలపై మేల్కోవాలి. వెంటనే ఖండించాలి. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆయన తనయుడిపై విపరీతమైనా ఆరోపణలు ఉన్నాయి. వీటిని ఖండించకపోవడంతో అనుమానాలు మరింతగా బలపడుతున్నాయి. రేవంత్ ఇలాంటి విషయాలపై ఖచ్చితంగా లేకుంటే వచ్చే ఎన్నికల్లో ఆయన కూడా మూసీలో కొట్టుకు పోవడం ఖాయం. నిర్మాణాత్మక పనులు ఇంకా రేవంత్ మొదలు పెట్ట లేదు. ఎంతసేపు రేషన్ కార్డులు, సన్నబియ్యం, చీరలు, ఫ్రీ బస్సు వంటివే కనిపిస్తున్నాయి. ఇవేవీ అభివృద్ధి కాదని గుర్తించాలి. ఇకపోతే ఆనాడు వైనాట్ 175 అన్న జగన్ ఇప్పుడు మళ్లీ మనదే అధికారం అంటున్నారు. తెలంగాణలో కెటిఆర్ కూడా అదే మాట్లాడుతున్నారు. ఎపిలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తికావస్తోంది. ఇంకేముందీ ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని, ఇక ఉన్నది రెండేళ్ల కాలమని, చివరి సంవత్సరం అంతా ఎన్నికలకే పోతుందని, తన పాదయాత్ర కూడా ఉంటుందని జగన్ నమ్మబలుతుకున్నారు. అధికారంలో ఉన్నప్పుడు చేసిన అరాచకాలను ప్రజలు మరచిపోరని ఏ పార్టీ అయినా గుర్తించాలి. అధజకారంలో ఉన్నప్పుడు జగన్‌కు మావిగన్ ఆలోచన రాలేదు. అంటే అమరావతి మీద ద్వేషంతో చేస్తున్నదే అని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. మహా నగరాలతో 'మావిగన్' పోటీ పడుతుందని ప్రచారం కూడా మొదలెట్టారు. రాజ్యాంగంలో రాష్ట్రాలకు రాజధాని అనే పదం లేదని జగన్ చెప్పడం చూస్తుంటే, ఇలాంటి వ్యక్తిని ఎందుకు ఆదరించాలో ప్రజలు కూడా ఆలోచించాలి. హైదరాబాద్ మహా నగరం నుంచి వస్తున్న ఆదాయంతోనే తెలంగాణ నడుస్తోంది. ఇప్పుడు రేవంత్ ఫ్యూచర్ సిటీ అంటున్నారు. ఇది సాధ్యామా అన్నది కూడా ఆలోచించాలి. నగరాలు వాటంతటే అవే రావాలి తప్ప, చేస్తే రావు. అరావతి వేరు...ఫ్యూచర్ సిటీ వేరు అని గుర్తించాలి. ఆంధ్రప్రదేశ్‌కు ప్రస్తుతం విశాఖపట్నం నుంచి అధికంగా ఆదాయం వస్తోంది. అమరావతి మహా నగరంగా అభివృద్ధి చెందితే రాష్ట్ర ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. రైతులు ఇచ్చిన భూములను అభివృద్ధి చేసి, అందులో కొంత భాగాన్ని విక్రయించి ఆ డబ్బుతో మౌలిక వసతులు కల్పించబోతున్నారు. హైదరాబాద్ ఇప్పటి రూపం సంతరించుకోవడానికి మూడు దశాబ్దాలకు పైగా పట్టింది. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ. సంకుచితంగా ఆలోచించేవారు అభివృద్ధి గురించి ఆలోచించలేరు. అందుకే రాజకీయాలు వేరు. అభివృద్ధి వేరు. రాజకీయ పార్టీల నేతలకు దూరదృష్టి ఉండాలి. అభివృద్ధిపై అవగాహన ఉండాలి. వందేళ్ల ముందు గురించి ఆలోచించాలి. అంతేగాని రాజకీయాలతో వెనకేసుకుని బతుకుదామనుకునే వారు పాలకులు కాబోరు.

# ఈ యేడు వర్షాలు అంతంత మాత్రమే

## సగటుకన్నా తక్కువ వర్షపాతం నమోదు -వాతావరణ సంస్థ స్కైమెట్ వెల్లడి

**న్యూఢిల్లీ ఏప్రిల్ 07 రిపబ్లిక్ న్యూస్**

భారత్‌లో ఈ ఏడాది వర్షాకాలంలో సాధారణ కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. నైరుతి రుతుపవనాలు కొనసాగే వర్షాకాలం రెండో భాగమైన జూన్-సెప్టెంబర్‌లో ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని ప్రైవేటు వాతావరణ సంస్థ స్కైమెట్ వెల్లడించింది. నైరుతి రుతుపవనాల కాలంలో దీర్ఘకాలిక వర్షపాతం సగటున 868.6 మిల్లీమీటర్లు కాగా, అందులో 94 శాతం వర్షాలు మాత్రమే పడే అవకాశాలున్నాయని తెలిపింది. 2026 వర్షాకాలం సీజన్‌లో నమోదయ్యే వర్షపాతం అంచనాలను భారత వాతావరణ శాఖ వచ్చే వారంలో విడుదల చేయనుంది. భారత్‌లో



ఏడాదిలో నమోదయ్యే వర్షపాతంలో దాదాపు 70 శాతం వరకూ నైరుతి రుతుపవనాల వల్లే సాధ్యమవుతుంటుంది. నైరుతి రుతుపవనాలు జూన్ నుంచి సెప్టెంబర్ వరకూ వరి, పత్తి, చెరుకు సహా ఖరీఫ్ పంటల సాగుకు కీలకమవుతాయి. సాధారణంగా జూన్ 1 లేదా మొదటి వారంలో కేరళను రుతుపవనాలు తాకి, జూలై 15 నాటికి ఉత్తరాది సహా దేశమంతటా విస్తరిస్తాయి. కాగా, అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకూ వచ్చే ఈశాన్య రుతుపవనాలు స్వల్పకాలికమే అయినా ఆగ్నేయ భారతదేశానికి, ముఖ్యంగా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాలకు ఈ వర్షాలు కీలకం. శీతాకాలంలో మధ్యధరా ప్రాంతం నుంచి వచ్చే అల్పపీడన వ్యవస్థల కారణంగా తేలిక పాటి నుంచి భారీ వర్షాలు, మంచు కురియడానికి కారణమవుతుంటాయి. అయితే ఈ వర్షాలు ఉత్తరభారతదేశంలో కీలకమైన రబీ పంటలు, ముఖ్యంగా గోధుమలకు చాలా ఉపయోగకరం.

# శబరిమలలో మహిళల ప్రవేశంపై నిషేధం 9మంది జడ్జిల సుప్రీం విస్తృత ధర్మాసనం విచారణ

## ప్రాచీన ఆచారాలు కేవలం మత విశ్వాసాలకు సంబంధించినవే -ఇందులో మహిళల పట్ల వివక్ష లేదని కేంద్రం వాదన

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 07 రిపబ్లిక్ న్యూస్** ప్రాచీనకాలం నుంచి కొనసాగుతోన్న సంప్రదాయాలకు అనుగుణంగానే శబరిమల ఆలయంలో మహిళళకు ప్రవేశ నిషేధం విధించారు కానీ.. దీనికి సంబంధించి వివక్ష ఏమీ లేదని కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. మహిళల ప్రవేశాన్ని అనుమతించడమనేది ఆరాధనా స్వరూపాన్నే మార్చివేస్తుంది. ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా శతాబ్దాలుగా భక్తులు స్వామిని పూజిస్తున్నారని కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వెల్లడించారు. శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశానికి సంబంధించి గతంలో వెలువడిన తీర్పును మంగళవారం జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని 9 మంది జడ్జీల ధర్మాసనం సమీక్షిస్తోంది. ఈమేరకు పిటిషన్‌దారుల వాదనలు వింటోంది. దీనికి ముందు కేంద్రం తన వివరణను సమర్పించింది. ఈ అంశం పూర్తిగా మత విశ్వాసాలకు సంబంధించినదని పేర్కొన్నారు. న్యాయసమీక్షకు అతీతమైందని వాదించారు. శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశానికి సంబంధించి ఉన్న ఆంక్షలు కొనసాగించాలని సుప్రీంకోర్టును కోరారు. శబరిమల అయ్యప్ప ఆలయంలోకి 10-50 ఏళ్ల వయసున్న మహిళల ప్రవేశంపై నిషేధాన్ని రద్దు చేస్తూ



2018లో సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు ఇచ్చింది. అయితే ఈ తీర్పుపై పలు రివ్యూ పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే 9 మంది సభ్యుల విస్తృత ధర్మాసనం ఈ కేసును విచారిస్తోంది. శబరిమల ఆలయంలో మహిళల ఎంట్రీ అంశంపై ఇవాళ సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్నది. 9 మంది సభ్యుల ధర్మాసనం విభిన్న కోణాల్లో ఈ అంశాన్ని విచారిస్తున్నది. సుప్రీం ధర్మాసనంలో సీజేఐ సూర్యకాంత్‌తో పాటు జస్టిస్ బీవీ నాగరత్న, ఎంఎం సుందరేశ్, అషానుద్దిన్ అమానుల్లా, అరవింద్ కుమార్, ఆగస్టిన్ జార్జ్ మాసి, ప్రసన్న బి వర్లే, ఆర్ మహాదేవన్, జోయ్‌మాల్యా బాగ్చీ ఉన్నారు. 10 నుంచి 50 ఏళ్ల వయసున్న మహిళలకు శబరిమల ఆలయంలోకి ప్రవేశం లేదన్న అంశంతో పాటు మరికొన్ని అంశాలను సుప్రీంకోర్టు పరిశీలిస్తున్నది. అయితే సుప్రీం ధర్మాసనం ముందు కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేసింది. కేరళలోని శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశం విషయంలో ఉన్న నిబంధనలను కేంద్ర ప్రభుత్వ సమర్థించింది. అయితే ఆ అంశం మత విశ్వాసాలకు చెందుతుందని, మతం పరిధిలోకి వస్తుందని, జుడిషియల్ పరిధిలోకి ఇది రాదని ప్రభుత్వం చెప్పింది. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన వాదనలు వినిపించారు. ఏదైనా అశాస్త్రీయ విధానం ఉంటే, దాన్ని శాసనాల ద్వారా పరిష్కరించుకోవచ్చు అన్నారు. ప్రతి మతపరమైన విధానాన్ని గౌరవించాలని, ప్రతి అంశాన్ని హుందాతనానికి, శరీర స్వేచ్ఛకు ఆపాదించలేమన్నారు. మసీదుకు వెళ్లినా, గురుద్వారకు వెళ్లినా.. ముఖాన్ని కప్పుకోవాల్సి వస్తుందని, అప్పుడు నా గౌరవాన్ని, హక్కును లాక్కున్నారని అనలేమని తుషార్ మెహతా చెప్పారు. మతపరమైన స్వేచ్ఛను రాజ్యాంగం రక్షిస్తుందన్నారు.

# కోమాలో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ?

## కోడై కూస్తున్న అంతర్జాతీయ మీడియా

**టెహ్రాన్, ఏప్రిల్ 07 రిపబ్లిక్ న్యూస్**



ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ చాలా రోజుల నుంచి కోమాలో ఉన్నారన్న వార్త ఇప్పుడు ప్రపంచమంతా దావానలంలా వ్యాపిస్తోంది. ప్రస్తుతం ఖోమ్ నగరంలో చికిత్స పొందుతున్నారని కోడై కూస్తోంది. ఇరాన్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలలో మొజ్తాబా ప్రమేయం ఏమీ లేదని అంతర్జాతీయ మీడియా అంటోంది. మొజ్తాబా ప్రస్తుతం అపస్మారక స్థితిలో ఉన్నట్టు అమెరికా-ఇజ్రాయెల్ దేశాల నిఘా సంస్థలకు తెలుసని అంతర్జాతీయ మీడియా పేర్కొంది. మొజ్తాబా తీవ్ర అనారోగ్యంతో ఉన్నందువల్ల నిర్ణయాలు తీసుకోలేని స్థితిలో ఉన్నారని తెలిపింది అమెరికా-ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతొల్లా అలీ ఖమేనీ ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దీంతో ఆయన కుమారడు మొజ్తాబా ఖమేనీని తదుపరి సుప్రీం లీడర్‌గా ఎన్నుకున్నారు. సుప్రీం లీడర్ అయిన తర్వాత కూడా మొజ్తాబా ఎక్కడా కనిపించలేదు. మొజ్తాబా తీవ్రంగా గాయపడ్డారని, ప్రాణాలు కూడా కోల్పోయి ఉండొచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అప్పట్లో అన్నారు. ఖమేనీని చికిత్స నిమిత్తం రష్యాలోని మాస్కోకు తరలించారని కూడా వార్తలు వచ్చాయి. ÷రిజ్తాబా ఖమేనీ ఇరాన్‌లోనే ఉన్నారని, బయటకు వెల్లడించలేని కారణాల వల్ల ఆయన బహిరంగంగా కనిపించడం లేదని రష్యా రాయబారి తెలిపారు . కాగా, మొజ్తాబా ఖమేనీ ఆరోగ్యంపై వచ్చిన ఈ వార్తలు ఇరాన్ రాజకీయాల్లో కీలక మార్పులకు దారి తీసే అవకాశం ఉంది. అయితే ఇప్పటివరకు ఇరాన్ ప్రభుత్వం లేదా అధికార వర్గాలు ఈ వార్తను అధికారికంగా ధ్రువీకరించలేదు. అందువల్ల ఇప్పటికి ఇవి కేవలం నివేదికల ఆధారంగా వచ్చిన సమాచారం మాత్రమే.

# వలస కార్మికులకు కేంద్రం శుభవార్త

## ఇక నుంచి 5 కెజీల రెండు సిలిండర్ల సరఫరా -సూచించిన కేంద్రం

**న్యూఢిల్లీ ఏప్రిల్ 07 రిపబ్లిక్ న్యూస్**



వలస కార్మికులకు కేంద్రం ఊరట కలిగించింది. వారికి గ్యాస్ సరఫరాపై పెట్రోలియం మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. వలస కార్మికులకు 5 కేజీల ఎఫ్‌టీఎల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా రెట్టింపు చేయాలని రాష్ట్రాలను కేంద్రం కోరింది. ఈ మేరకు పెట్రోలియం శాఖ కార్యదర్శి నీరజ్ లేఖ రాశారు. ఓఎంసీల సహాయంతో పౌర సరఫరాల శాఖ ద్వారా గ్యాస్ పంపిణీ చేయాలని సూచించారు. ఎల్‌పిజి గ్యాస్ కొరత వల్ల దేశంలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వలస కార్మికుల సంగతి సరేసరి. ఈ నేపథ్యంలో వలస కార్మికులని దృష్టిలో ఉంచుకుని రోజుకి 5 కేజల గ్యాస్ సిలిండర్ అడ్రస్ ప్రూఫ్ లేకుండా.. ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు చూపించి కొనుగోలు చేయవచ్చని ఇటీవల కేంద్రం ప్రకటించింది. ఐదు కేజీల గ్యాస్ సిలిండర్ సమీపంలో ఎల్‌పిజి డిస్టిబ్యూటర్ల దగ్గర అందుబాటులో ఉంటుందని పెట్రోలియం శాఖ తెలిపింది. తాజాగా మంగళవారం వలసకార్మికులకు ఇచ్చే గ్యాస్ సిలిండర్ల సంఖ్యను కేంద్రం డబుల్‌కి పెంచింది. అంటే వలస కార్మికులు రోజుకి రెండు ఐదు కేజీల ఎల్‌పిజి సిలిండర్లను కొనుగోలు చేసేందుకు మంత్రిత్వశాఖ వీలు కల్పించింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులకు మంత్రిత్వశాఖ లేఖ రాసింది. మార్చి 21వ తేదీన రాష్ట్రాల చీఫ్‌లకు రాసిన లేఖలో వలస కార్మికులకు ఐదు కేజీ సిలిండర్‌లను ఓఎంసి (ఆయిల్ మార్కెటింగ్ కంపెనీనీ)ల సహాయంతో ఇవ్వాలని లేఖ రాసింది. అయితే ఈ లేఖలో రాసిన దానికంటే 20 శాతం పరిమితికి మించి పెంచడం జరిగిందని, వలస కార్మికులకు సిలిండర్లను అందుబాటులో ఉంచాలని పెట్రోలియం శాఖ తాజాగా రాష్ట్రాలకు రాసిన లేఖలో పేర్కొంది.

# ఆంధ్రజ్యోతిపై దాడి దుర్మార్గం

## తీవ్రంగా ఖండించిన మీడియా సంఘాలు

**అమరావతి ఏప్రిల్ 07 రిపబ్లిక్ న్యూస్**

హైదరాబాద్‌లోని ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ నాయకులు దాడికి ప్రయత్నించడంపై మీడియా సంఘాలు స్పందించాయి. ఈ దాడిని ఐకేయూ, ఏపీయూడబ్ల్యూజే, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్, ఆర్ఎన్ఎ న్యూఏజెన్సీలు తీవ్రంగా ఖండించాయి. ఒక మీడియా సంస్థను నిర్వహిస్తున్న వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఇలాంటి చర్యలకు సొంత పార్టీలోని వారిని ఉసిగొల్పటం మీడియా స్వేచ్ఛపై దాడిగా భావించక తప్పదని జర్నలిస్టు సంఘాల నేతలు డి.సోమసుందర్, ఐ.వి.సుబ్బారావు, ఏచూరి శివ (ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్), ఆర్ఎన్ఎ చీఫ్ ఎడిటర్ అవ్వారు రఘు స్పష్టం చేశారు. ఏపీ రాజధానిగా మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు నగరాలను కలుపుతూ కొత్త రాజధానిని ఏర్పాటు చేయాలని.. దానికి మావిగన్ అనే పేరు పెట్టాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్ ప్రతిపాదించారు. అది కూడా రాజధాని అమరావతి బిల్లు పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందే క్రమంలో వైఎస్ జగన్ ఈ ప్రతిపాదన చేయడం విమర్శలకు తావిచ్చింది. నేపథ్యంలో ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణ తన కొత్త పలుకులో ప్రత్యేక కథనాన్ని రాశారు. దీనిపై వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున మండిపడ్డాయి. అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆదేశాలతో ఆ పార్టీలోని కీలక నేతలు వరుసగా ప్రెస్ మీట్లు పెట్టి.. స్పందించారు. అందులోభాగంగా మంగళవారం హైదరాబాద్ ఫిలింనగర్‌లోని ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయం వద్ద వైసీపీ శ్రేణులు ఆందోళన చేపట్టాయి.

# రాజధానిగా అమరావతి చట్టబద్ధత

## గెజిట్ విడుదలపై ఏపీ హైకోర్టు న్యాయవాదులు హర్షం

**అమరావతి, ఏప్రిల్ 07 రిపబ్లిక్ న్యూస్**

రాజధానిగా అమరావతి చట్టబద్ధత, గెజిట్ విడుదలపై ఏపీ హైకోర్టు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. హైకోర్టు సమీపంలో న్యాయవాదుల ఆధ్వర్వంలో అమరావతి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రాజధాని రైతులు, మహిళలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. న్యాయమూర్తుల బంగ్లాల నుంచి హైకోర్టు వరకు ర్యాలీగా వెళ్లారు. ఆపై న్యాయస్థానం వద్ద జాతీయ పతాకానికి న్యాయవాదులు, రైతులు నమస్కారం చేశారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. రాజధాని అమరావతిని కాపాడిన ప్రాణదాతగా నాటి మండలి చైర్మన్ మహ్మద్ షరీఫ్‌కు పువ్వులు ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు రాజధాని రైతులు. న్యాయస్థానం, శాసనమండలి చొరవతో అమరావతి అజరామరమైందని రైతులు తెలిపారు. హైకోర్టు ముందున్న త్రివర్ణపతాకం ఎదుట నిలబడి 'జై అమరావతి' అంటూ నినాదాలు చేశారు. అమరావతిని కాపాడినందుకు హైకోర్టుకు రైతులు హారతి పట్టి, సాష్టాంగ నమస్కారం చేశారు. హైకోర్టు వద్ద సంబరాల్లో శాసనమండలి మాజీ చైర్మన్ మహమ్మద్ షరీఫ్, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్య రావు, రెరా చైర్మన్ శివారెడ్డి, గ్రంథాలయ కార్పొరేషన్ చైర్మన్ గోనుగుండ్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# మీడియా ప్రతినిధుల కోసం
# మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతం

### జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక వైద్య శిబిరం

### ఆరోగ్యంపై అవగాహన పెంపే లక్ష్యం -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా







**నంద్యాల, బ్యూరోఏప్రిల్ 07 (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలోని మీడియా ప్రతినిధుల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. మంగళవారం నంద్యాల పట్టణంలోని గాంధీనగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు ఈ శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్, అక్కడి ఏర్పాట్లపై డీఎంహెచ్‌ఓను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఆరోగ్యంపై అవగాహన పెంపు అత్యంత అవసరమని పేర్కొన్నారు. ముఖ్యంగా జర్నలిస్టులు ఎప్పటికప్పుడు తీరిక లేని జీవితాన్ని గడుపుతున్నందున, వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని తెలిపారు. ఈ నేపథ్యంలోనే మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేకంగా ఈ ఉచిత ఆరోగ్య తనిఖీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ముఖ్యంగా "ప్రివెంటివ్ హెల్త్ కేర్" (ముందస్తు ఆరోగ్య సంరక్షణ)పై అవగాహన పెంపు చాలా కీలకమని, మీడియా మిత్రులకు సరైన ఆరోగ్య జ్ఞానం ఉంటే అది సమాజంలో విస్తృత స్థాయిలో ప్రజలకు చేరుతుందని అన్నారు. అందువల్ల మీడియా ప్రతినిధులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె సూచించారు. ఈ శిబిరంలో రక్తపరీక్షల అనంతరం నిపుణ వైద్యులు జర్నలిస్టులకు ఆరోగ్య సలహాలు అందించడంతో పాటు అవసరమైన మందులను కూడా ఉచితంగా పంపిణీ చేశారు. జర్నలిస్టులతో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా ఉచిత వైద్య సేవలు అందించడం విశేషం. హెల్త్ క్యాంపులో నిర్వహించిన పరీక్షలు:రక్తపోటు బిపి, ఈసీజీ , ఎక్స్‌రే, సీబీపీ , ఎల్‌ఎఫ్టీ , ఆర్‌ఎఫ్టీ , లిపిడ్ ప్రొఫైల్, ర్యాండమ్ బ్లడ్ షుగర్ (RBS), సీరం ఎలక్ట్రోలైట్స్, హెచ్ఐవి, హెచ్బిఎస్ఏజీ, హెచ్సివి వంటి స్క్రీనింగ్ పరీక్షలు, అలాగే కంప్లీట్ యూరిన్ ఎగ్జామినేషన్ తదితర పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డా. వెంకటరమణ, డీసీహెచ్ఎస్ డా. లలిత, గైనకాలజిస్టులు డా. అనూష, డా. అయేషా, పీడియాట్రిషన్ డా. అనిత, సైకియాట్రిస్ట్ డా. శరత్ చంద్ర, జనరల్ మెడిసిన్ వైద్యులు డా. ప్రియాంక, డా. శైలజ, కార్డియాలజిస్ట్ డా. క్రాంతి, సివిల్ అసిస్టెంట్ సర్జన్లు డా. ప్రసన్న లక్ష్మీ, డా. శ్రీజ, డా. కాంతారావు నాయక్, వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారులు, సమాచార పౌరసంబంధాల శాఖ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బనగానపల్లెలో గ్యాస్ మంటలు...
# దారి మళ్లుతున్న సిలిండర్లు!


### డెలివరీ మెసేజ్‌లు వస్తున్నా.. ఇంటికి రాని గ్యాస్ బండ

### బాలాజీ గ్యాస్ ఏజెన్సీ తీరుపై వినియోగదారుల కన్నెర్ర

### కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్‌కు తరలింపుపై అనుమానాలు

### అధికారులు స్పందించి ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్






**వినియోగదారునికి డెలివరీ మెసేజ్ ఇంటికి రాని గ్యాస్ సిలిండర్**

**బనగానపల్లి ఏప్రిల్ 07 (రిపబ్లిక్ న్యూస్)** ఒకపక్క రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు గ్యాస్ కొరత లేదని, సామాన్యులకు ఎలాంటి ఇబ్బందులు రానీయమని పదే పదే చెబుతున్నా.. క్షేత్ర స్థాయిలో పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. బనగానపల్లెలో గ్యాస్ కష్టాలు ప్రజలను ముప్పుతిప్పలు పెడుతున్నాయి. ముఖ్యంగా పట్టణంలోని బాలాజీ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల తీరుతో వినియోగదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలు తమ సిలిండర్లు ఎటు పోతున్నాయో అర్థంకాక సామాన్యులు ఆవేదన చెందుతున్నారు. గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకున్న వినియోగదారుల మొబైల్ ఫోన్లకు 'సిలిండర్ డెలివరీ అయినట్లు' మెసేజ్‌లు వస్తున్నాయి. కానీ, వాస్తవానికి ఆ సిలిండర్లు వినియోగదారుల ఇళ్లకు చేరడం లేదు. రోజుల తరబడి ఎదురుచూసినా గ్యాస్ రాకపోవడంతో, విసిగిపోయిన పలువురు వినియోగదారులు మంగళవారం నాడు నేరుగా బాలాజీ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ సిబ్బంది సరైన సమాధానం చెప్పకపోవడంతో ఏజెన్సీ నిర్వాహకులతో తీవ్ర వాగ్వాదానికి దిగారు.సిస్టమ్‌లో డెలివరీ అయినట్లు చూపిస్తూ.. వినియోగదారులకు అందాల్సిన గ్యాస్ సిలిండర్లను ఏజెన్సీ నిర్వాహకులు పక్కదారి పట్టిస్తున్నారనే తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కావాలనే కృత్రిమ గ్యాస్ కొరతను సృష్టించి, బ్లాక్ మార్కెట్‌లో సిలిండర్లను అధిక ధరలకు అమ్ముకుంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. సామాన్యులకు అందాల్సిన సబ్సిడీ గ్యాస్‌ను కమర్షియల్ అవసరాలకు మళ్లిస్తున్నారా అన్న అనుమానాలు సైతం వ్యక్తమవుతున్నాయి. బనగానపల్లెలో గ్యాస్ ఏజెన్సీల ఆగడాలు శృతిమించుతున్నా పౌరసరఫరాల శాఖ అధికారులు, స్థానిక రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. బహిరంగంగానే వినియోగదారులు ఏజెన్సీల వద్ద ఆందోళనలు చేస్తున్నా అధికారుల వైపు నుంచి కనీస స్పందన కరువైంది. తక్షణమే సంబంధిత ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై లోతైన విచారణ జరపాలని, వినియోగదారులను మోసం చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న బాలాజీ గ్యాస్ ఏజెన్సీపై కఠిన చర్యలు తీసుకోవాలని బనగానపల్లె ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# భూగర్భ జలమట్టం పెంపుకు సమగ్ర చర్యలు తీసుకోండి

### వాగులు, చెరువుల పునరుద్ధరణతో జలసంరక్షణకు ప్రాధాన్యం -జలధార-జలహారతి పనులను వేగవంతం చేయండి

### ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, బ్యూరోఏప్రిల్ 07 రిపబ్లిక్ న్యూస్** జిల్లాలో భూగర్భ జలమట్టాన్ని గణనీయంగా పెంచేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మండల స్థాయి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో "జలధార – జలహారతి" కార్యక్రమంపై మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా భూగర్భ శాఖ అధికారి రఘురాం, జలవనరుల శాఖ అధికారి శివ శంకర్, డ్వామా పీడీ సూర్యనారాయణ మూర్తి, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మేజర్ ఇరిగేషన్ పరిధిలో 215.8 టీఎంసీలు, మీడియం ఇరిగేషన్ కింద 37.59 టీఎంసీలు, మైనర్ ఇరిగేషన్ కింద 330 చెరువుల ద్వారా 5.5 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఉన్నట్లు తెలిపారు. ఈ జలవనరులన్నింటినీ క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, యథావిధిగా పునరుద్ధరించడం ద్వారా భూగర్భ జలాల స్థాయి క్రమంగా పెరుగుతోందని వెల్లడించారు. ట్యాంకులను అనుసంధానం చేయడం ద్వారా జలపాత వ్యవస్థ (కాస్కేడ్) మరింత బలోపేతం అవుతుందని, బేసిన్ కనెక్టివిటీ ద్వారా జలమట్టం గణనీయంగా పెరిగే అవకాశం ఉందన్నారు. వాగులకు నీరు సరఫరా చేసే మార్గాల్లో అడ్డంకిగా ఉన్న చెట్లను పూర్తిగా తొలగించాలని, లేకపోతే నీటి నిల్వ సాధ్యం కాదని స్పష్టం చేశారు. ఇందుకు అవసరమైన పనులను ఉపాధి హామీ పథకం ద్వారా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఉపాధి హామీ పనులను శాతం వంద పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే వాగులు, చెరువులపై ఉన్న ఆక్రమణలను వెంటనే గుర్తించి తొలగించేందుకు తహశీల్దార్లు తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ పనుల అమలులో కార్మికులను సమృద్ధిగా వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమాల ద్వారా చేపల పెంపకాన్ని అభివృద్ధి చేయడంతో పాటు బంజరు భూములను సాగులోకి తీసుకురావచ్చని, పశుగ్రాసం పెంపు మరియు చెరువుల పరిసర ప్రాంతాల్లో పచ్చదనం పెంపునకు ఇది దోహదపడుతుందని కలెక్టర్ వివరించారు. అదనంగా, విద్యుత్ వినియోగాన్ని తగ్గించే చర్యలపై కూడా దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.

# జిల్లాలో పరిశ్రమల స్థాపన వేగవంతం చేయాలి

### : కలెక్టర్ డా. ఏ. సిరి

### పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని హామీ



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 7)** జిల్లాలో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమల స్థాపనను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పరిశ్రమల యాజమాన్యాలకు సూచించారు.

మంగళవారం జిల్లాలో కొనసాగుతున్న పరిశ్రమల పురోగతిపై సంబంధిత యాజమాన్యాలతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనకు సంబంధించిన పనుల పురోగతి, పూర్తి గడువు వంటి అంశాలపై వివరాలు ఆరా తీశారు.పనుల్లో పురోగతి ఉందని, ప్రభుత్వ అధికారుల నుండి పూర్తి సహకారం అందుతున్నదని పరిశ్రమల యాజమాన్యాలు కలెక్టర్‌కు తెలిపారు. పనులను వేగంగా పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, ఇండస్ట్రీస్ జీఎం అశోక్ కుమార్, పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ జవహర్ బాబు పాల్గొన్నారు. పరిశ్రమల యాజమాన్యాలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.

# పసురపాడు సచివాలయంలో
# కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### మద్యం సేవించి విధులకు హాజరుడ పంచాయతీ సెక్రటరీ సస్పెన్షన్

### ఆన్లైన్ హాజరు లోపంపై సిబ్బందికి షోకాజ్ నోటీసులు

### "స్వర్ణ గ్రామ - స్వర్ణ వార్డ్" కార్యక్రమ డిప్యూటీ ఎంపీడీఓ పై చార్జెస్ ఫ్రేమ్ -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





**నంద్యాల, బ్యూరోఏప్రిల్ 07(రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో ప్రభుత్వ సేవల అందజేతను మెరుగుపరచడం, కార్యాలయాల్లో క్రమశిక్షణను బలోపేతం చేయడం లక్ష్యంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం గోస్పాడు మండలం పసురపాడు గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో ప్రజలకు అందిస్తున్న సేవలు, అందుబాటులో ఉన్న సదుపాయాలు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు వివరాలు వంటి అంశాలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. సేవల నాణ్యతపై అధికారులకు తగిన సూచనలు చేస్తూ ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించాలని ఆదేశించారు. తనిఖీ సందర్భంగా పంచాయతీ సెక్రటరీ విజయ భాస్కర్ రెడ్డి మద్యం సేవించిన స్థితిలో విధులకు హాజరైనట్లు కలెక్టర్ గమనించారు. వెంటనే పోలీసుల సహాయంతో బ్రీత్ అనలైజర్ పరీక్ష నిర్వహించగా, 100 మిల్లీలీటర్లకు 65 మిల్లీగ్రాముల ఆల్కహాల్ స్థాయి నమోదైనట్లు తేలింది. ఈ నేపథ్యంలో క్రమశిక్షణా ఉల్లంఘనగా పరిగణించి సంబంధిత సెక్రటరీపై తక్షణమే సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. అదే విధంగా, సచివాలయంలో ఆన్లైన్ హాజరు నమోదు చేయని సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే "స్వర్ణ గ్రామ – స్వర్ణ వార్డ్" కార్యక్రమంలో నిర్లక్ష్యం వహించిన డిప్యూటీ ఎంపీడీవోపై చార్జీలు ఫ్రేమ్ చేయాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో క్రమశిక్షణ, పారదర్శకత తప్పనిసరిగా పాటించాలని, ప్రజలకు సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.



# వృద్ధురాలికి నిత్యవసర సరుకులు అందజేసిన ఎస్ఐ అశోక్



**అవుకు ఏప్రిల్ 07 (రిపబ్లిక్ న్యూస్)**నంద్యాల జిల్లా అవుకు మండలంలో 'బిఫోర్' కార్యక్రమం భాగంగా స్థానిక ఎస్సై అశోక్ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని కుమ్మరిది వీధికి చెందిన దాసరి లక్ష్మీదేవి కుటుంబాన్ని పరామర్శించి, వారికి 10 కిలోల బియ్యం సహా నిత్యావసర వస్తువులు అందజేశారు.అదేవిధంగా లక్ష్మీదేవి మనవరాలు భువనేశ్వరి చదువుల ఖర్చుల విషయంలో కూడా అండగా ఉంటామని ఎస్సై అశోక్ హామీ ఇచ్చారు. భువనేశ్వరి మంచి విద్యను అభ్యసించి భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే వ్యక్తిగా ఎదగాలని, తాను కూడా ఇతరులకు సహాయం చేసే స్థాయికి చేరుకోవాలని ప్రోత్సహించారు.ఈ సందర్భంగా ఆ కుటుంబానికి పూర్తి స్థాయిలో మద్దతుగా నిలుస్తామని ఎస్సై అశోక్ భరోసా ఇచ్చి, భువనేశ్వరికి ధైర్యం ఇచ్చారు

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com